# మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు



**దౌల్తాబాద్, అక్టోబర్ 19(వుదయం):**

మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శాంతి నింపాలని కోరుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# జర్నలిస్టులకు ఆర్యవైశ్యుల ఘన సత్కారం



**వాసవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులకు గౌరవం**

**గద్వాల, అక్టోబర్ 19 (వుదయం బ్యూరో)**

ఆధ్యాత్మిక వేడుకల విశేషాలను ప్రజలకు చేరవేస్తూ ఉత్సవాల ప్రచారంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులకు ఆర్యవైశ్య సంఘం సముచిత గౌరవం కల్పించింది. గద్వాల పట్టణంలోని రాఘవీది లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సమాచారాన్ని పలు దినపత్రికలు, టీవీ చానళ్ల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన మీడియా ప్రతినిధులను సోమవారం ఘనంగా సన్మానించింది. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఆలూరు రాము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జర్నలిస్టులకు అమ్మవారి శేషవస్త్రాలను అందజేసి సత్కరించారు. ఉత్సవాల విశేషాలను భక్తులకు ఎప్పటికప్పుడు చేరవేయడంలో మీడియా అందించిన సహకారాన్ని సంఘం నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి




**అచ్చంపేట, అక్టోబర్ 19:(వుదయం ప్రతినిధి)**

అమ్రాబాద్ మండలాన్ని కరువు మండలముగా ప్రకటించి పంటలు నష్టపోయిన రైతులకు 25 వేల రూపాయలు ఎకరాకు పంట నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ అమ్రాబాద్ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో కార్యకర్తలతో కలిసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడక పత్తి పంట మొక్కజొన్న పంట వేసిన రైతులు ఒక ఎకరాకు 30 35 వేల నుండి పెట్టుబడి పెట్టి పంటల దిగుబడి రాక నష్టపోయినారు కాబట్టి రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున పంట నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించాలని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నాము రైతులందరూ కష్టాలలో ఉన్నప్పుడు ప్రభుత్వము ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది కాబట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చెన్న కిష్టయ్య బాల కృష్ణయ్య కాంతయ్య పర్వతాలు ఎం పర్వతాలు బాలస్వామి పాల్గొన్నారు.

# బషీరాబాద్‌లో మాజీ ఎంపీటీసీ ఇంట వైభవంగా దసరా వేడుకలు



**బషీరాబాద్ అక్టోబర్ 19**

బషీరాబాద్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ రేఖా పవన్ ఠాకూర్ నివాసంలో దసరా పండుగ సంబరాలు అత్యంత ఉత్సాహంగా, భక్తిప్రపత్తుల నడుమ సాగాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, చిన్నారులతో కలిసి అమ్మవారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొన్న చిన్నారులు పూజా కార్యక్రమాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సకల శుభాలు, ఆయురారోగ్యాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ నవగ్రహాలకు ప్రతీక అయిన నవధాన్యాలతో అమ్మవారిని విశేషంగా ఆరాధించారు. దసరా అన్నదాతల శ్రమ ఫలితాన్ని గౌరవించే సుదినం కావడంతో, చేతికొచ్చిన నూతన ధాన్యాన్ని తొలుత జగన్మాతకు నివేదించి పూర్వీకుల సంప్రదాయాన్ని కొనసాగించారు. బంధుమిత్రుల కలయికతో రేఖా పవన్ ఠాకూర్ ఇంట ఆధ్యాత్మిక వాతావరణం, పండుగ శోభ వెల్లివిరిసింది.

# గ్రామాభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**బిజినపల్లి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):**

మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి సోమవారం నాడు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామ ప్రజలకు మెరుగైన పాలన, సేవలు అందించేందుకు నూతన రమని, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నర్సింహా, మండల అధ్యక్షులు మిద్దె రాములు, డీసీసీ ఉపాధ్యక్షులు వెంకటస్వామి, మార్కెట్ డైరెక్టర్ నసీర్, వల్యా నాయక్, మండల కాంగ్రెస్ నాయకులు అమృత రెడ్డి, ఈశ్వర్, మహేందర్, హన్మ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మెరుపు వెనుక పారిశుధ్య కార్మికులు

**కార్మికుల సేవలు మరువలేనివి.. వారిపై ఉన్న మమకారం, అనుబంధం తరతరాల బంధం**
**పెరిగిన ధరలకు అనుగుణంగా జీతాలు వెంటనే పెంచాలి.. కాంగ్రెస్ ప్రభుత్వంపై అసెంబ్లీలో పోరాడుతాం**

**సిద్దిపేట, అక్టోబర్ 19 (వుదయం బ్యూరో)**



"సిద్దిపేట పట్టణం ఈరోజు అద్దంలా మెరుస్తుందంటే దానికి అసలైన అలంకారం మన పారిశుధ్య కార్మికులే.. వారి రెక్కల కష్టమే సిద్దిపేట స్వచ్ఛత వెనుక ఉన్న అసలైన శక్తి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు కొనియాడారు. కార్మిక కర్షకుల సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారి రుణం తీర్చుకోలేమని పేర్కొన్న ఆయన.. కార్మికులతో తనకున్నది కేవలం అధికారిక సంబంధం కాదని, పేగుబంధం లాంటి దృఢమైన ఆత్మీయ అనుబంధమని స్పష్టం చేశారు. దసరా పండగ సందర్భంగా సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పట్టణ పారిశుధ్య కార్మికులతో ఆయన ఆత్మీయంగా ముచ్చటించారు. వారితో కలిసి సరదాగా టిఫిన్ చేసి, వారి కష్టసుఖాలను, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తన సొంత ఖర్చులతో కార్మికులకు ఘనంగా సత్కారం నిర్వహించి, మహిళా కార్మికులకు చీరలు, పురుష కార్మికులకు దుస్తులను దసరా పండుగ కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ సిద్దిపేటకు దేశంలోనే 'స్వచ్ఛ సర్వేక్షణ్' జాతీయ అవార్డులు వచ్చాయంటే అది ఒక హరీశ్ రావు గొప్పతనం కాదని, చలిని, వానను లెక్కచేయకుండా వేకువజామునే చీపుర్లు పట్టి వీధులను ఊడ్చే అక్కా చెల్లెళ్ల శ్రమ ఫలితమేనని ఆవేదనగా వెల్లడించారు. ఊరందరికీ నిరంతరం సేవ చేస్తున్న నా కుటుంబసభ్యులైన కార్మికులకు పండుగ పూట స్వయంగా బట్టలు పెట్టి, కలిసి భోజనం చేసి, వారి ప్రేమను పొందాలనే ఉద్దేశంతోనే ఇక్కడకు వచ్చాను. కార్మికుల పట్ల నాకున్న ప్రేమ ఎప్పటికీ చెక్కుచెదరనిది. వారి జీవితాల్లో ఏ సమస్య వచ్చినా, ఏ కష్టం వచ్చినా పరిష్కరించే దిశగా నా అడుగు ఎప్పుడూ ముందే ఉంటుంది" అని కార్మికుల పట్ల తనకున్న అమితమైన ప్రేమాభిమానాలను వెల్లడించారు.

నాడు జీతాల కోసం ధర్నాలు.. నేడు ఆదర్శవంతమైన పాలన:గతంలో కాంగ్రెస్ హయాంలో రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు కార్మికులకు 3 నుండి 6 నెలల పాటు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడేవారని గుర్తుచేశారు. జీతాల కోసం ఎర్రజెండాలు పట్టుకుని ఆర్డీవో, కమిషనర్ ఆఫీసుల ముందు ధర్నాలు చేసే దుస్థితి ఉండేదని, నాడు రూ. 8,300 ఉన్న జీతం కూడా కాంట్రాక్టర్ల చేతుల్లో నలిగిపోయేదని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రూ. 8,300 ఉన్న జీతాన్ని దశలవారీగా రూ. 16,600 కి పెంచామని తెలిపారు. మధ్యవర్తులు, కాంట్రాక్టర్ల దోపిడీకి చెక్ పెడుతూ ఏడేదుగురు కార్మికులను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి నేరుగా వారి ఖాతాల్లోనే జీతాలు పడేలా విప్లవాత్మక మార్పులు తెచ్చామని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రోజు కూడా ధర్నా చేసే అవసరం రాలేదని స్పష్టం చేశారు.

# పాటలు ఆటలతో సాగిన బతుకమ్మ వేడుకలు

**- వీరారెడ్డిపల్లిలో వైభవంగా సద్దుల బతుకమ్మ.**
**- మళ్లీ ఏడు రావమ్మ అంటూ బతుకమ్మ ని సాగనంపిన మహిళలు**

**అక్బర్ పేట భూంపల్లి అక్టోబర్ 19 ( వుదయం ప్రతినిధి )**



అక్బర్‌పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో బతుకమ్మ నిమజ్జనోత్సవం సోమవారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా కొనసాగింది. గత కొన్ని రోజులుగా గ్రామాల్లో ఎంతో ఉత్సాహంగా సాగిన బతుకమ్మ సంబరాలు నిమజ్జనంతో ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు రంగురంగుల పూలతో తీరొక్క బతుకమ్మలను అందంగా పేర్చి, గ్రామంలోని ప్రధాన చౌరస్తాల వద్దకు చేరుకుని సాంప్రదాయ బతుకమ్మ పాటలతో, నృత్యాలతో సందడి చేశారు. చప్పట్లతో గౌరమ్మను కీర్తిస్తూ మహిళలు ఆడిన బతుకమ్మ ఆటలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం సాయంత్రం వేళ బతుకమ్మలను ఊరేగింపుగా స్థానిక చెరువు వద్దకు తీసుకువెళ్లి, మంగళహారతులు పాడుతూ, "పోయిరావమ్మ బతుకమ్మ.. మళ్లీ ఏడూ రావమ్మ" అంటూ భక్తిభావంతో గౌరమ్మను సాగనంపి నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. పండుగ వాతావరణంతో వీరారెడ్డిపల్లి గ్రామం అంతా కోలాహలంగా మారింది. ఈ వేడుకల్లో గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చెరువు వద్ద బతుకమ్మ నిమజ్జనానికి అద్భుత ఏర్పాట్లు..సర్పంచ్ బాల మల్లేశం గౌడ్ పై మహిళల ప్రశంసల జల్లుగ్రామ సర్పంచ్ బాల మల్లేశం గౌడ్, పాలకవర్గం ఆధ్వర్యంలో స్థానిక చెరువు వద్ద నిమజ్జనానికి వినూత్నంగా, అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా రాత్రి వేళ మహిళలు నిమజ్జనానికి వచ్చేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చెరువు పరిసర ప్రాంతాలన్నింటినీ జిగేల్‌మనే రంగురంగుల విద్యుత్ దీపాలతో (లైటింగ్స్) అలంకరించారు. చీకటి పడినా సరే, పగటి పూట వెలుతురును తలపించేలా విద్యుత్ కాంతులను ఏర్పాటు చేయడం విశేషం. చెరువు వద్ద చేసిన ఈ అద్భుతమైన లైటింగ్స్, నిమజ్జన ఏర్పాట్లపై గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, సర్పంచ్ బాల మల్లేశం గౌడ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.

# నేడు రామాలయంలో దసరా శమీ పూజలు, వాహన పూజలు, అర్చనలు....

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 19 (వుదయం బ్యూరో)**

దసరా పండుగ పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దసరా వేడుకలు,శమీ పూజలు మంగళవారం నాడు సాయంత్రం 5.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. మంగళవారం నాడు దశమీ తిథి,శ్రావణ నక్షత్రము ఉన్న రోజు విజయదశమి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మంగళవారం నాడు రామాలయంలో తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అర్చనలు, వాహన పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రము 5.30 గంటలకు ఆలయ ఆవరణలోని జమ్మి చెట్టుకు సామూహికంగా వేదమంత్రోచరణాల మధ్య శమీ పూజ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు దసరా రోజు నిర్వహించే శమీ పూజకు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.వివరాలకు సెల్ లో 9440981253 సంప్రదించాలన్నారు.



# ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు..

**బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మహాదేవేందర్ రెడ్డి..**

**మెదక్ జిల్లా వుదయం**



నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు తిరక్క పువ్వు తీసుకువచ్చి బతుకమ్మ ను పేర్చి గ్రామ కచేరి వద్ద చేరుకొని బతుకమ్మ ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి హాజరై బతుకమ్మ ఆడి మహిళలను అలరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో అత్యంత ప్రాచీనము చెందిన పండుగ బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో ఇష్టమైన ఈ పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. కొన్ని గ్రామాలలో ఏడు రోజులు మరికొన్ని గ్రామాలలో ఎనిమిది రోజులు పండుగ జరుపుకోవడం జరుగుతుందని మహిళా మణులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నిజాంపేట మండలం అన్నదమ్ములకు అన్నలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు పద్మాదేవేందర్ రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చలమేటి నరేందర్, ఉప సర్పంచ్ బాబు,మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సొసైటీ చేర్మెన్ బాపురెడ్డి, కిష్టారెడ్డి, రంజిత్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, వెంకట్ స్వామి గౌడ్, స్వామి గౌడ్, నాయిని లక్ష్మణ్, మహేష్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, కర్ణాకర్, నర్సింలు, ఉమామహేశ్వర్, తిరుమల్ గౌడ్, తిరుమల్, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొండేరి ప్రభాకర్, ఉపాధ్యక్షులు చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు రూ.800 కూలీ ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం

**అచ్చంపేట, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):**



నాగర్ కర్నూల్ జిల్లాలో ఉపాధి హామీ పనులు కల్పించి రోజుకు రూ.800 కూలీ ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది.పట్టణంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం ఎస్. మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పి. నరసింహ మాట్లాడుతూ, విలీన గ్రామాలకు ఉపాధి హామీ పనులు కల్పించి జాబ్ కార్డులు ఇవ్వాలన్నారు.ఈ కరువు కాలంలో అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించి రోజుకు రూ.800 కూలీ ఇవ్వాలని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12,000 ఇవ్వాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. వీబీజీ రాంజీ చట్టాన్ని రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చాలన్నారునవంబర్ 6వ తేదీన హైదరాబాద్ లోని ఉపాధి హామీ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను ఉపాధి హామీ కూలీలందరూ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బి. బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నందిగడ్డ భాస్కర్, చింతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు పూర్తి,

**అచ్చంపేట, అక్టోబర్ 19: (వుదయం ప్రతినిధి )**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం, వంగూరు మండలంలోని తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో నిర్వహించే దసరా వేడుకల్లో పాల్గొననున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పర్యటన ఏర్పాట్లను పూర్తి చేసిందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ముఖ్యమంత్రి సోదరుడు కృష్ణా రెడ్డి,సోమవారం కొండారెడ్డిపల్లిని సందర్శించి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కొండారెడ్డిపల్లిలో దసరా వేడుకల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని కట్ట మైసమ్మ దేవాలయం, ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం దసరా సంప్రదాయంలో భాగంగా గ్రామ సరిహద్దులో ఉన్న జమ్మి చెట్టు వద్దకు పాదయాత్రగా వెళ్లి ప్రత్యేక పూజలు చేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ముఖ్యమంత్రి



భద్రతాధికారులు, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఐడబ్ల్యూఓ ఎస్పీ రామ్ చందర్ తదితరులు కొండారెడ్డిపల్లిలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు. ఆలయాలు, జమ్మి చెట్టు వద్ద నిర్వహించనున్న కార్యక్రమాల ప్రదేశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా చర్యలు, వాహనాల రాకపోకల నిర్వహణ, ప్రజల రాకపోకలకు అవసరమైన మార్గాలు, కార్యక్రమాల ప్రాంగణాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.

# ప్రజావాణిలో 7 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ




**నాగర్ కర్నూల్, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):**

జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జి. పాటిల్ 7 ఫిర్యాదులు స్వీకరించారు.ఫిర్యాదుదారుల సమస్యలను నేరుగా విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వీకరించిన 7 అర్జీలలో భూమికి సంబంధించినవి 4, తగు న్యాయం కోరుతూ వచ్చినవి 3 ఉన్నాయి. వీటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్రజల సమస్యలను చట్టప్రకారం పరిష్కరిస్తూ, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.

# అక్రమ కేసులో బెయిల్ పై విడుదలైన నాయకుడికి మర్రి భరోసా



**నాగర్ కర్నూల్, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):**

అక్రమ కేసులో అరెస్టై బెయిల్ పై విడుదలైన మాజీ జెడ్పీటీసీ చికొండ్ర శ్రీశైలంను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సోమవారం నాడు పరామర్శించి భరోసా కల్పించారు.రాజకీయ కుట్రలో భాగంగా దాయాదుల మధ్య ఘర్షణ సృష్టించి శ్రీశైలంపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపిన నేపథ్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆయనను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందన్నారు. రాజకీయాల్లో ఒడిదుడుకులు సహజమని, ధైర్యంగా నిలబడాలని, న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచాలని సూచించారు. చివరకు న్యాయమే గెలుస్తుందన్నారు. రాజకీయ వేధింపులకు గురవుతున్న వారికి న్యాయం జరిగేలా చట్టపరంగా పోరాటం చేద్దామని, ఎవరూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

# ఘనంగా దుర్గామాత హోమం



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గామాత ఉత్సవ కమిటీ 22వ వార్షికోత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు ఆదివారం అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజల అనంతరం గ్రామ పురోహితులు వేలేటి లక్ష్మణ శాస్త్రి ఆధ్వర్యంలో దుర్గా హోమ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేలేటి లక్ష్మణ శాస్త్రి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దాతల సహకారంతో దుర్గా హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి అనుగ్రహం గ్రామ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొండేరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు జీడి చంద్రకాంత్ గౌడ్, కోశాధికారి నాగరాజు, లచ్చపేట రాములు గౌడ్, బజార్ స్వామి గౌడ్, నాయిని లక్ష్మణ్, చల్మేటి నాగరాజు, గ్రామ మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేటమండల పరిధిలోని నగరం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలకు 16 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా లబ్ధిదారు గుగ్లోత్ సరోజ ఇంటి నిర్మాణానికి అధికారులు, ప్రజాప్రతినిధులు భూమిపూజ నిర్వహించి, అనంతరం ఇంటి నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి ఎంపీడీఓ ముజాహిద్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల మాట్లాడుతూ, గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం సంతోషకరమని అర్హులైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా అంతంపల్లి సుశీల, గ్రామపంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, మాజీ ఎంపీటీసీ గుగ్లోత్ రవి, వార్డు సభ్యులు లక్ష్మణ్, కనకవ్వ, తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట: అమ్మవారి ఆశీస్సులతో విజయాలు!

**దసరా పండుగ సందర్భంగా**

**సదాశివపేట అక్టోబర్ 19 (వు దయం):**



సదాశివపేట ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలుమున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చీరుసదాశివపేట: దసరా పండుగను పురస్కరించుకొని అమ్మవారి దయవల్ల సదాశివపేట పట్టణ ప్రజలందరికీ విజయాలు చేకూరాలని మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చీరు అన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చీరు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండి, సకల సంపదలతో వర్ధిల్లాలని, సుఖసంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని, అనారోగ్య సమస్యల నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని అమ్మవారిని వేడుకుంటున్నానన్నారు.

దసరా అంటేనే చెడుపై మంచి గెలవడమే! ఆ విధంగానే సదాశివపేట ప్రజల జీవితాల్లో కూడా విజయాలను సాధించి, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

# ఎన్ హెచ్ఎం జేఏసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

**కామారెడ్డి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):-**

వైద్య ఆరోగ్యశాఖలో నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో గత 20 సంవత్సరాలుగా వివిధ 78 కేడర్లలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ హెచ్ఎం జేఏసీ ఉద్యోగుల ప్రతినిధులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ, గత రెండు దశాబ్దాలుగా వైద్య ఆరోగ్యశాఖలో వివిధ కేడర్లలో సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, రెగ్యులరైజేషన్ తో పాటు తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అండగా ఉంటుందని తెలిపారు. ఎన్ హెచ్ఎం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని భరోసా కల్పించారు. ఎన్ హెచ్ఎం జేఏసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం జేఏసి అధ్యక్షులు తల్లపల్లి సుమన్, మారుతి, హరీష్, పద్మజ, సందీప్, మనోజ్ కుమార్, భరత్ కుమార్, ప్రవీణ్, అశ్విని, హరీష్ గౌడ్, అఖిల్ గౌడ్, నవీన్, వేణు మాధవ్, కవిత, స్వరూప, సుజాత, సరిత, ఇంద్ర, స్వప్న, సునీత, యాద్గామా, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్ జిల్లా ఎస్పీ నితికా పంత్



**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద రెబ్బెన పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో 5.232 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి

రెబ్బెన పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నికిత పంత్ తెలిపారు.

అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు

1.జుమూర్ గెయిన్ ఎ1), వయస్సు 33 సంవత్సరాలు, భర్త సురంజన్ గెయిన్, వృత్తి గృహిణి. 11 నంబర్, ఈస్గాం కి చెందిన ఆమె ప్రస్తుతం క్యూ.నెం.68, కాగజ్‌నగర్‌లో నివాసం ఉంటోంది.

2.సురంజన్ గెయిన్ (ఎ2), వయస్సు 46 సంవత్సరాలు, తండ్రి అమియా గెయిన్, వృత్తి ఎస్ పి ఎం. 11 నంబర్, ఈస్గాం కి చెందిన అతను ,ప్రస్తుతం క్యూ.నెం.68, కాగజ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు.

నేరానికి సంబంధించిన వివరాలు

ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఎ1 ఈ నెల 14.10.2026న ఒడిశాకు వెళ్లి, పింటూ (ఎ3) అనే వ్యక్తి వద్ద నుంచి రూ .15,000కు 5.232 కిలోల గంజాయిని కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం గంజాయిని తీసుకుని కాగజ్‌నగర్‌కు తిరిగి వచ్చినట్లు తెలిపారు.

ఎ1 మంచిర్యాల వైపు ప్రయాణిస్తుండగా,ఆమె భర్త ఎ2 స్కూటర్‌పై ఆమె కోసం వేచి ఉండి, గంజాయిని స్వీకరించి కాగజ్‌నగర్‌లోని వారి నివాసానికి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.

విశ్వసనీయ సమాచారం మేరకు రెబ్బెన పోలీసులు కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టి, అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరినీ అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా 5.232 కిలోల గంజాయి లభించింది.

స్వాధీనం చేసుకున్నవి

5.232 కిలోల ఎండు గంజాయి - విలువ సుమారు రూ.2.5 లక్షలు

2 మొబైల్ ఫోన్లు

స్కూటర్ నెం. టిజి 20 A 1148

ఇతర వ్యక్తుల పాత్రపై దర్యాప్తు

ఈ గంజాయి సరఫరా వ్యవహారంలో ఎ3 పింటూ (ఒడిశా), ఎ4 మున్నీ (మంచిర్యాల), ఎ5 చంద్రశేఖర్ (జైపూర్), ఎ6 రాజు (జైపూర్) తదితరుల పాత్రపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి ఎక్కడి నుంచి సేకరించబడింది, ఎవరెవరికి సరఫరా చేయాల్సి ఉంది, అక్రమ రవాణా వెనుక ఉన్న ఇతర వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అనే అంశాలపై పోలీసులు పూర్తి స్థాయిలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ కేసులో గంజాయి అక్రమ రవాణాను గుర్తించి, నిందితులను అరెస్ట్ చేసి, గంజాయిని స్వాధీనం చేసుకున్న ఆసిఫాబాద్ డీఎస్పీ బి. అశోక్, ఇంచార్జ్ వాంకిడి సీఐ వేణుగోపాల్, రెబ్బెన ఎస్ఐ వెంకట కృష్ణ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ నితికా పంత్, ఐపీఎస్ అభినందించారు.జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై పోలీసు శాఖ నిరంతరం నిఘా కొనసాగిస్తుందని, మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# పొనకల్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు





**బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**జన్నారం,అక్టోబర్19 (వుదయం విలేకరి)**

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేకగా నిలిచిన బతుకమ్మ పండుగను జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని కొన్ని గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువత సాంప్రదాయ దుస్తులు ధరించి తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి సమీపంలోని కూడళ్ల వద్ద, కాలనీలలో, ఆలయాల వద్ద బతుకమ్మలను ఉంచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుక్కమ్మ ఆడారు.వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆయా గ్రామాల సర్పంచ్ లు అన్ని ఏర్పాట్లు చేశారు.

పొనకల్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

జన్నారం మండల కేంద్రంలోని పొనకల్ గ్రామంలో సర్పంచ్ జక్కు సుష్మా భూమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు న భూతొ నా భవిష్యత్తు అన్న విధంగా అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. గ్రామంలో సుమారు 20 అడుగుల ఎత్తుతో ఏర్పాటు చేసిన భారీ బతుకమ్మను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.రంగురంగుల పూలతో, నెమలి ఆకృతితో, విద్యుత్ దీపాలతో అలంకరించిన ఈ భారీ బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రంగురంగుల వస్త్రాలు, విద్యుత్ దీపాలతో పందిరిని అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పొనకల్ గ్రామంలో ఇంత భారీ ఎత్తున బతుకమ్మను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సర్పంచ్ సుష్మా భూమేష్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ ప్రజలందరూ గమనించాల్సిన విషయం ఏమిటంటే సూపర్ ఎలినినో ప్రభావం వలన వర్షపాతం తక్కువగా ఉండటమే కాకుండా తీవ్రంగా ఎండలు, విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తనకు తెలుసని,అందుకే ప్రభుత్వం దీనిని ముందుగానే ఊహించి వరి పంటలు వేయకుండా పంట మార్పిడి చేయాలని సూచించినట్లు తెలిపారు. రానున్న కాలంలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలని సూచించారు.

అనంతరం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువతులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# పాలపిట్టను బంధించడం చట్టరీత్యా నేరం

**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 19(వుదయం):**



దసరా రోజున పాలపిట్టను చూడటం శుభప్రదమని నమ్మకం ఉన్నప్పటికీ, దానిని బంధించి ప్రదర్శించడం చట్టరీత్యా నేరమని నాగిరెడ్డిపేట ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వాసుదేవ్ తెలిపారు. పాలపిట్ట తెలంగాణ రాష్ట్ర పక్షి అని, మిడతలు, ఇతర హానికర కీటకాలను తింటూ పంటలకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. బంధించడం వల్ల సరైన ఆహారం అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎవరైనా పాలపిట్టను బంధించినట్లు తెలిస్తే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని, పాలపిట్టలను, వాటి ఆవాసాలను కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బంధించడం వల్ల సరైన ఆహారం అందక ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఎవరైనా పాలపిట్టను బంధించినట్లు తెలిస్తే అటవీశాఖ అధికారులకు పాలపిట్టలను, వాటి ఆవాసాలను కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, (వుదయం ప్రతినిధి), అక్టోబర్ 19: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ సందర్భంగా పలువురు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జైనూర్‌కు చెందిన ఆత్రం శంభు నూతన మీ సేవా కేంద్రం మంజూరు చేయాలని కోరగా, జిల్లా కేంద్రానికి చెందిన వేములవాడ రవీందర్ అనారోగ్య కారణాలతో తన కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సిర్పూర్ (టి) మండలం లక్ష్మీపూర్‌కు చెందిన రాకేష్ కుమార్ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామానికి చెందిన జుమ్మిడి అరుణ ఉపాధి కల్పించాలని దరఖాస్తు సమర్పించారు. అలాగే, కాగజ్‌నగర్ మండలం అనుకూడా గ్రామానికి చెందిన శంకర్ పాఠశాలలో వంటగది నిర్మాణానికి సంబంధించిన బిల్లు మంజూరు చేయాలని కోరారు. జైనూర్ మండలం పొలస గ్రామానికి చెందిన కుర్సింగ సురేఖ, ఆసిఫాబాద్ మండలం ఇప్పలనవేగాం గ్రామానికి చెందిన గుర్నూలె ఉషారాణి తమ గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల్లో ఉద్యోగ అవకాశం కల్పించాలని దరఖాస్తులు అందజేశారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గత ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):-:**

రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకలుగా నిలిచే బతుకమ్మ, విజయదశమి (దసరా) పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతిలో సహజంగా లభించే వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, మహిళలు, యువతులు, బాలికలు తొమ్మిది రోజుల పాటు సంప్రదాయబద్ధంగా ఆటపాటలతో బతుకమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, సామూహిక ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. విజయదశమి పర్వదినం జిల్లా ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగ ప్రతి ఒక్కరిలో నూతనోత్సాహాన్ని నింపడంతో పాటు మరిన్ని విజయాలు సాధించేందుకు దోహదపడాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలందరూ బతుకమ్మ, విజయదశమి పండుగలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ సందర్భంగా సూచించారు.

# ప్రజావాణికి ఒక్క ఫిర్యాదూ రాలేదు..! సమస్యలన్నీ పరిష్కారమయ్యాయా?

**ప్రజలకు అధికారులపై నమ్మకం లేదా?**

**12 మంది అధికారులు హాజరైనా ప్రజల నుంచి స్పందన కరువు**

**ప్రజావాణి నిర్వహణకే పరిమితమవుతున్నారా?**

**ఫిర్యాదులు పరిష్కారం కావనే నిరాశతోనే ప్రజలు రావడం లేదా?**

**నాగిరెడ్డిపేట, అక్టోబర్ 19 (వుదయం):**



ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణికి నాగిరెడ్డిపేట మండలంలో సోమవారం ఒక్క ఫిర్యాదూ అందకపోవడం చర్చనీయాంశంగా మారింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 12 మంది మండలస్థాయి అధికారులు హాజరైనప్పటికీ, ఏ ఒక్క శాఖకు సంబంధించి కూడా ఫిర్యాదు రాలేదని ఎంపీడీవో గంగాధర్ తెలిపారు.మండలంలో ప్రజా సమస్యలన్నీ పరిష్కారమయ్యాయా? గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలు నిజంగానే లేవా? లేక ప్రజావాణికి వచ్చి ఫిర్యాదు చేసినా తమ సమస్యలు పరిష్కారం కావనే నిరాశతో ప్రజలు వెనుకడుగు వేస్తున్నారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించడం, అధికారులు హాజరుకావడం మాత్రమే సరిపోతుందా? ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై లేదా? ఫిర్యాదులు అందకపోవడాన్ని సమస్యలు లేనట్టుగా భావిస్తున్నారా?

ప్రజలకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు స్వయంగా గుర్తించే ప్రయత్నం చేస్తున్నారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు కావాల్సి ఉంది. ప్రజావాణి అంటే కేవలం సమావేశం నిర్వహించి ముగించడమేనా? ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు ఎంతవరకు చొరవ చూపుతున్నారు?

ఫిర్యాదులు రాకపోవడానికి గల కారణాలపై సమీక్షించి, ప్రజల్లో విశ్వాసం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి రాకపోవడం సమస్యలే లేవనడానికి నిదర్శనం కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాల్సి ఉంది.

# తాళ్లపేటలో బతుకమ్మ వేడుకల వద్ద ఉద్రిక్తత

**దండేపల్లి: అక్టోబర్ 19 (వుదయం విలేకరి) :**



బతుకమ్మ వేడుకల సందర్భంగా దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామంలో ఆదివారం రాత్రి టపాసుల కాల్చివేతతో ప్రారంభమైన వివాదం కాంగ్రెస్ పార్టీకి చెందిన రెండు వర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది రోడ్డుపై టపాసులు కాల్చడంతో వాటి ప్రభావం బతుకమ్మ ఆడుతున్న మహిళల వద్దకు చేరిందని ఒక వర్గం అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం మొదలైందని తెలిసింది.ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం తీవ్రరూపం దాల్చడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.టపాసులు బతుకమ్మ ఆడుతున్న మహిళల సమీపంలో పడుతున్నాయంటూ అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఇరువర్గాల మధ్య గొడవ మొదలైందని ఈ వివాదం ముదరడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గొడవ నేపథ్యంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలను

పోలీసులు అడ్డుకున్నారని,గిరిజన మహిళా సర్పంచ్ కుర్సెంగ కళావతి పై పోలీసులు దాడి చేసి కొట్టారని గ్రామస్తులు ఆరోపించారు.ఈ ఆరోపణలతో గ్రామంలో ఆగ్రహం వ్యక్తమైంది.దీంతో గిరిజన మహిళపై దాడి చేశారని సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ పుట్టపాక తిరుపతి ని కొట్టారని ఆరోపిస్తూ రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు మంతెన జగన్‌మోహన్‌రావు తాళ్ల పేట గ్రామానికి చేరుకుని గిరిజన మహిళా సర్పంచ్‌తో పాటు బాధిత మహిళలను పరామర్శించారు.ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని వారికి అండగా నిలిచారు. మహిళా సర్పంచ్‌పై దాడి జరిగిందన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. నిరసనగా రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు.దీంతో తాళ్ల పేటలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

బతుకమ్మ వేడుకల సందర్భంగా టపాసుల కాల్చివేతతో మొదలైన వివాదం రాజకీయ వర్గాల మధ్య ఘర్షణకు దారితీయడం స్థానికంగా చర్చనీయాంశమైంది. ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ క్రమంలో సోమవారం ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదులు చేసినట్లు సమాచారం అయితే దీనిపై అధికారికంగా వెల్లడించలేదు.

# కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన ముగ్గురికి లక్ష చొప్పన బైండోవర్.

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**



బెజ్జూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సులుగుపల్లి గ్రామ శివారులోని గంగారంగూడ ప్రాంతంలో కోడిపందాలు ఆడుతూ పట్టుబడిన ముగ్గురు వ్యక్తులను సోమవారం రోజు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ మరియు తహసీల్దార్, బెజ్జూర్ వారి ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది. నిన్న బెజ్జూర్ ఎస్ఐ రమేష్ పోలీసు సిబ్బందితో కలిసి నిర్వహించిన దాడిలో కత్తులు కట్టి, డబ్బులు పందెంగా పెట్టి కోడిపందాలు ఆడుతున్న ముగ్గురిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, వారి వద్ద నుంచి రూ.300 నగదు, మూడు కోళ్లు, మూడు కత్తులను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ క్రమంలో సదరు వ్యక్తులు మరోసారి కోడిపందాలు ఆడితే ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున బైండోవర్ మొత్తం చెల్లించాల్సి వచ్చేలా బైండోవర్ చర్యలు చేపట్టడం జరిగింది. బెజ్జూర్ మండల పరిధిలో ఎవరైనా కోడిపందాలు, జూదాలు లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. ఇప్పటికే బైండోవర్ చేసినప్పటికీ మళ్లీ కోడిపందాలు ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. మండల ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, ఎక్కడైనా కోడిపందాలు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

# దసరా పండుగ సొంత ఊరిలోనే...



**దండేపల్లి: అక్టోబర్ 19 (వుదయం విలేకరి)**

ఉన్న ఊరు కన్న తల్లి" అనే పదానికి అర్థం ఈ కుటుంబం. పేరు అక్కల సతీష్ భార్య స్రవంతి ఇద్దరు పిల్లలు దిత్య,హనుదేవ్ దండేపల్లి మండలం చింతపల్లి గ్రామం. కుటుంబంతో హైదరాబాద్ లో ఉంటూ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ అక్కడే స్థిరపడ్డాడు. అమ్మ నాన్నలకు ఒక్కన్నే కొడుకును ఇద్దరు అక్కలు వాళ్ళకు పెళ్లిళ్లు అయ్యాయి. పుట్టిన ఊరును.జన్మనిచ్చిన తల్లి తండ్రులను మరిచిపోవద్దు ఎంత సంపాదించిన తల్లి తండ్రుల ప్రేమ గ్రామస్థుల ఆప్యాయతలు హైదరాబాద్ లో దొరకవు అంటున్నాడు సతీష్. ప్రతి దసరా పండుగకు కుటుంబసభ్యులు అందరం కలిసి ఇంట్లో పండుగ చేసుకొని జంబికి వెళ్ళి గ్రామస్థులకు,చిన్న నాటి మిత్రులకు జంబి పెట్టీ అలాయి బలాయి ఇచ్చుకుంటే ఆ సంతోషం ముందు ఎన్ని బాధలు ఉన్న మర్చిపోతాం అంటున్నాడు. ప్రతి పండగకు సొంత ఊరికి వచ్చి వెళ్తామని,ఊళ్ళో జరిగే కార్యక్రమాలకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపాడు.ఎవరు ఎక్కడ స్థిరపడ్డా.. పుట్టిన ఊరును కన్న తల్లి తండ్రులను మరువద్దంటున్నాడు.

# పదవులు రాకున్నా.. కాంగ్రెస్ జెండానే నమ్ముకున్న నేత!



**– నరేష్ జాదవ్ నిబద్ధతకు ఎమ్మెల్సీ పట్టం కట్టేనా?**

**– సుదీర్ఘ సేవలను అధిష్ఠానం గుర్తిస్తుందా?**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 19:**

అధికారంలో ఉన్నా.. లేకున్నా.. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, జెండాను నమ్ముకుని ముందుకు సాగడం ఒక నాయకుడి నిబద్ధతకు నిదర్శనం. ఈ కోణంలో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ రాజకీయ ప్రస్థానం ఇప్పుడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తూ, క్షేత్రస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు నిరంతరం శ్రమిస్తున్న ఆయన సేవలకు గుర్తింపుగా అధిష్ఠానం ఈసారి ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తుందా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. జిల్లాలోని ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు సైతం ఆయనకు సముచిత స్థానం కల్పించాలని ఆకాంక్షిస్తున్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం మాజీ అధ్యాపకుడిగా ఎంతోమంది విద్యావంతులను తీర్చిదిద్దిన డాక్టర్ నరేష్ జాదవ్.. ప్రజాసేవపై ఆసక్తితో క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆయన విద్యా ప్రావీణ్యం, రాజకీయ నిబద్ధతను గుర్తించిన ఏఐసీసీ.. ఆల్ ఇండియా ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కీలక బాధ్యతలు అప్పగించింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన.. గిరిజన ప్రాంతాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎన్నికల్లో గెలుపోటములతో సంబంధం లేకుండా పార్టీని వీడకుండా కొనసాగడం ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనం.

సుదీర్ఘ అనుభవం.. పార్టీకి అండగా నిలిచిన నేత

సుదీర్ఘ రాజకీయ అనుభవంతో కాంగ్రెస్‌లో అంతర్గత సమీకరణాలను చక్కదిద్దడంలో నరేష్ జాదవ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సీనియర్ నేతలను సమన్వయం చేసుకుంటూ, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు కృషి చేస్తున్నారు. మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతతో పాటు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాల్లోనూ పార్టీ తరఫున చురుకుగా వ్యవహరించారు.రాష్ట్ర రాజకీయాల్లో జీవో 29, గ్రూప్1 పరీక్షలకు సంబంధించిన అంశాలు వివాదాస్పదమైన సమయంలో పార్టీ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ ఆయన తన వంతు పాత్ర పోషించారు. మీడియా సమావేశాల ద్వారా ఆయా అంశాలపై వివరణలు ఇస్తూ, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టేందుకు ప్రయత్నించారు. రాజకీయాల్లో అనుభవంతో పాటు విద్యా నేపథ్యం ఉన్న నాయకులు చట్టపరమైన, విధానపరమైన అంశాలపై స్పష్టంగా మాట్లాడగలగడం పార్టీకి అదనపు బలంగా నిలుస్తుంది. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులకు గుర్తింపు కల్పించడమే నిజమైన ప్రోత్సాహమని కార్యకర్తలు భావిస్తున్నారు. ముఖ్యంగా గిరిజన, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యావంతులకు రాజకీయంగా సముచిత ప్రాధాన్యం కల్పించడం ద్వారా పార్టీ సామాజిక పునాదులను మరింత బలోపేతం చేయవచ్చనే వాదన వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో నరేష్ జాదవ్‌కు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలనే డిమాండ్‌కు ప్రాధాన్యం ఏర్పడుతోంది.

ఎమ్మెల్సీతో కాంగ్రెస్‌కు కొత్త బలం!

ప్రస్తుత రాజకీయ సమీకరణాలను పరిశీలిస్తే.. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే ప్రాతినిధ్యం లేదు. ఆదిలాబాద్ నుంచి బీజేపీకి చెందిన పాయల్ శంకర్, బోథ్ నుంచి బీఆర్ఎస్‌కు చెందిన అనిల్ జాదవ్ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారు. దీంతో ఈ రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి స్థానికంగా అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం లేకపోవడం రాజకీయంగా సవాలుగా మారింది.

విపక్ష ఎమ్మెల్యేల రాజకీయ దూకుడును ఎదుర్కొంటూనే, అధికార కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం పార్టీకి కీలకంగా మారింది. ఈ పరిస్థితుల్లో అనుభవం ఉన్న నాయకుడికి చట్టసభలో అవకాశం కల్పిస్తే.. పార్టీకి బలమైన అధికారిక వేదిక లభించడంతో పాటు, క్షేత్రస్థాయి కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపే అవకాశం ఉంటుంది. డాక్టర్ నరేష్ జాదవ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా, సామాజికంగా ప్రయోజనం చేకూరుతుందని ఆయనకు మద్దతుగా నిలుస్తున్న వర్గాలు భావిస్తున్నాయి. సీనియర్ నాయకులతో సమన్వయం, గిరిజన ప్రాంతాలపై అవగాహన, పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో అనుభవం వంటి అంశాలు ఆయనకు అనుకూలంగా నిలుస్తున్నాయని విశ్లేషిస్తున్నారు.

నిబద్ధత గల నేతలను అధిష్ఠానం గుర్తిస్తుందా?

రాజకీయాల్లో పదవుల కోసం పార్టీలు మారే నాయకులకే ప్రాధాన్యం లభిస్తే.. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలు, నాయకుల్లో నిరుత్సాహం పెరిగే ప్రమాదం ఉంది. అందుకే పార్టీ కోసం సుదీర్ఘకాలంగా పనిచేసిన వారికి సముచిత గుర్తింపు కల్పించాలనే డిమాండ్ ప్రాధాన్యం సంతరించుకుంది. డాక్టర్ నరేష్ జాదవ్ రాజకీయ ప్రస్థానం, విద్యా నేపథ్యం, పార్టీ బాధ్యతల్లో ఆయన నిర్వహించిన పాత్రను పరిగణనలోకి తీసుకుని ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలనే అభిప్రాయాలు కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడికి అవకాశం కల్పిస్తే.. పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలకు కూడా సానుకూల సంకేతాలు వెళ్తాయి.

దశాబ్దాల పార్టీ సేవలకు గుర్తింపు, గిరిజన విద్యావంతుడికి సముచిత ప్రాతినిధ్యం, ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ బలోపేతం.. ఈ మూడు అంశాల నేపథ్యంలో డాక్టర్ నరేష్ జాదవ్ ఎమ్మెల్సీ అంశం ప్రాధాన్యం సంతరించుకుంది.

పదవుల కోసం

కాకుండా పార్టీని నమ్ముకుని పనిచేసిన నాయకుడికి అధిష్ఠానం అవకాశం కల్పిస్తుందా? అన్నది ఇప్పుడు కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చనీయాంశంగా మారింది.

# భరణి పాడు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**



వేంసూరు మండల పరిధిలోని భరణి పాడు గ్రామంలో దేవి నవరాత్రుల మహోత్సవం కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమం శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అమ్మవారి ప్రత్యేక పూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మందపాటి మహేశ్వర్ రెడ్డి మందపాటి వెంకటరెడ్డి మందపాటి ప్రసాద్ రెడ్డి మందపాటి వెంకటరామిరెడ్డి పాల వెంకటరెడ్డి దొడ్డ వెంకటకృష్ణారెడ్డి పగుట్ల వెంకటేశ్వరరావు, మేడ నరసింహారావు మందపాటి మురళీధర్ రెడ్డి పరిమీ మాధవరావు బండి గుర్నాథ్ రెడ్డి బోయ యేసు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**కార్పొరేటర్ యామ కవిత దయాకర్ ఆధ్వర్యంలో వేడుకలు**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 18**



నల్లగొండ పట్టణంలోని 48వ డివిజన్ నాగార్జున కాలనీలో కార్పొరేటర్ యామ కవిత దయాకర్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని మహిళలు వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలు ఆడుతూ ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు.

పూల పండుగైన బతుకమ్మ మహిళల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ప్రత్యేకమైన సద్దుల బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. నాగార్జున కాలనీలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు, కాలనీ వాసులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వనమ భారతి వనమ ఉమారాణి జెని పావని ఉప్పల జ్యోతి పద్మ ఏలుకొండ శిరీష బండారు సుభద్ర స్త్రీల సుభద్ర వనమ సరస్వతి వనమ పారిజాత శ్రీదుర్గ అనురాధ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ భక్తుల దాహార్తి తీర్చిన తేగడ గ్రామపంచాయతీ



**తాలిపేరు నది వద్ద మజ్జిగ, పానకం, చల్లని తాగునీటి పంపిణీ**

**చర్ల, అక్టోబర్ 19: (వుదయం ప్రతినిధి)**

బతుకమ్మ నిమజ్జనానికి ఎంతో దూరం నుంచి బతుకమ్మలను మోసుకుంటూ వస్తున్న మహిళలు, భక్తుల దాహార్తిని తీర్చేందుకు తేగడ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. తేగడ గ్రామంలోని తాలిపేరు నది వద్ద బతుకమ్మ నిమజ్జనానికి విచ్చేసిన భక్తులకు మజ్జిగ, పానకం, చల్లని తాగునీటిని పంపిణీ చేసి నిర్వాహకులు తమ సేవా నిరతిని చాటుకున్నారు. గ్రామ సర్పంచ్ జమ్ములు మురళీకృష్ణ, ఉప సర్పంచ్ పాగా రాంప్రసాద్ ఆధ్వర్యంలో, యువ నాయకుడు పాకలపాటి సత్యనారాయణ రాజు నాయకత్వంలో, కుప్పాల సౌజన్య సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిమజ్జనానికి వచ్చిన మహిళలు, చిన్నారులు, ఇతర భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారికి అవసరమైన పానీయాలను అందుబాటులో ఉంచారు. ముఖ్యంగా ఎండలో, ఎంతో దూరం నుంచి బతుకమ్మలను మోసుకుంటూ వచ్చిన మహిళలకు దాహం తీర్చేందుకు చేసిన ఈ ఏర్పాటు అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో నిరంజన్, ఎంఎల్ఎన్ రెడ్డి, చినిగిరి నరేష్, సత్తిబాబు, రవి, శ్రీను, నాగరాజు, ఈరన్న, నరసింహ, రామ్, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్ తదితరులు పాల్గొని భక్తులకు సేవలందించారు. గ్రామపంచాయతీ సిబ్బంది, యువకులు, స్వచ్ఛంద సేవకులు కూడా తమ సహాయ సహకారాలను అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, పండుగకు విచ్చేసే భక్తులకు సేవ చేయడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. బతుకమ్మ నిమజ్జనం కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు, భక్తుల సౌకర్యార్థం ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

తేగడ గ్రామపంచాయతీ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని గ్రామస్తులతో పాటు నిమజ్జనానికి వచ్చిన భక్తులు కూడా అభినందించారు. పండుగ వేళ భక్తుల దాహార్తిని తీర్చి, వారికి అండగా నిలవడం మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు.

# అనంతగిరి మండల రహదారుల అభివృద్ధికి రూ.2.80 కోట్లు మంజూరు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన అనంతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**

**అనంతగిరి: అక్టోబర్ 19: (వుదయం ప్రతినిధి)**




కోదాడ నియోజకవర్గంలోని అనంతగిరి మండలంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.2.80 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని మీట్యా తండా నుంచి వసంతాపురం సీఏడీ రోడ్డు వరకు రహదారి నిర్మాణానికి రూ.1.30 కోట్లు, పాలారం నుంచి పాలేరు వాగు వరకు రహదారి నిర్మాణానికి రూ.1.50 కోట్లు మంజూరు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, కోదాడ ఎమ్మెల్యే గౌరవ నల్లమాద పద్మావతి కి అనంతగిరి మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# సిఐటియు ఆధ్వర్యంలో గోడ పత్రికల ఆవిష్కరణ




**దమ్మపేట అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):**

కేంద్రంలో బిజెపి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 25 26 తేదీలలో ఇందిరా పార్క్ మల్టీ డేస్ మహాధర్నాను విజయవంతం చేయాలని గోడ పత్రికలు సోమవారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో అంటించటం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ స్కీం వర్కర్లు అసంఘటితరంగ కార్మికులు సంఘటతరంగ కార్మికులు సమస్యలు ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదని అన్నారు.

సమస్యలు పరిష్కారం కోసం కార్మిక లోకమంతా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని ఐక్యంగా ఉద్యమించటమే మార్గమని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్సును రద్దు చేయాలని కనీస వేతనం 42 వేలకు పెంచాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, కవులూరి రామకృష్ణ, బాబురావు, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**యాదాద్రి భువనగిరి జిల్లా, వుదయం ప్రతినిధి**

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 16 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 10, హౌసింగ్ 2,పంచాయతీ,ఇరిగేషన్,పౌర సరఫరాలు,సర్వే ల్యాండ్స్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా ఎప్పటికపుడు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణా అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**ఎంపీ వద్దిరాజు**

**ఖమ్మం వుదయం బ్యూరో అక్టోబర్ 19**



దసరా (విజయదశమి) పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.హింధువుల ముఖ్యమైన పండుగల్లో ఇదొకటని,ఈ సందర్భంగా శక్తి స్వరూపిణి దుర్గామాతను కొలుస్తూ దేవీ నవ శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా జరుపుకుంటామని,భక్తులు మాలలు ధరించి నిష్ఠతో అమ్మ వారికి పూజలు చేస్తారన్నారు.శ్రీరామచంద్రుడు రాక్షసుల రాజు రావణుడిని అంతమొందించిన శుభదినాన్ని గుర్తు చేసుకుంటూ విజయదశమి పండుగను జరుపుకోవడం అనాది నుంచి ఆనవాయితీగా వస్తున్నదని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు.అలాగే, పాండవులు 12 ఏళ్ల వనవాసం,ఒక సంవత్సరం అజ్ఞాతవాసం ముగించుకుని శమీ వృక్షం(జమ్మి చెట్టు) పై తాము దాచిపెట్టిన ఆయుధాలను తిరిగి చేతబట్టినది కూడా విజయదశమి నాడే అని మనకు పురాణాలు చెబుతున్నాయన్నారు.ఆయుధ పూజ చేసి జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షిణలు గావించి మనసులో ఉన్న కోరికను నెరవేర్చాలంటూ మొక్కడం,పాలపిట్టను దర్శించుకోవడం మన ఆచారమని ఎంపీ రవిచంద్ర వివరించారు.బతుకమ్మ,దసరా పర్వదినాలను పురస్కరించుకుని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల తన పాలనలో పేద వర్గాల వారికి దుస్తులను బహుకరించేవారని ఆయన చెప్పారు. దసరాను తెలంగాణ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సరదాగా, సంతోషంగా జరుపుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు. శక్తి స్వరూపిణి దుర్గామాత కరుణాకటాక్షాలతో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి మహానేత కేసీఆర్ ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కావాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వేడుకున్నారు.కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని ఆయన ఆకాంక్షించారు.చెడు నశించిపోయి తెలంగాణ ప్రజలందరికి విజయాలు చేకూరాలని,వానలు విస్తారంగా కురిసి కరువు కాటకాలు పోయి రాష్ట్రం,ప్రజలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఎంపీ వద్దిరాజు దుర్గామాతను ప్రార్థించారు.

# భక్తిశ్రద్ధలతో దుర్గామాత పూజలు

**ఏఈడి ఈ అధికారి కట్కూరి శ్రీనివాస్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 19**



నల్గొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డు వైపు ట్రాన్స్‌ఫార్మర్ కార్యాలయంలో దుర్గామాత పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దుర్గామాతను దర్శించుకునేందుకు కార్యాలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, లోకకల్యాణం కోసం ప్రార్థించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఏ డి డి ఈ ట్రాన్స్పార్మర్ కార్యాలయం అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను పరిశీలించి ఎప్పటికప్పుడు వినియోదారులకు మెరుగైన సేవలు అందించడంలో కృషి చేస్తున్నామని ఎదురవుతున్న సమస్యలను అధిగమించేందుకు అధికారులు సిబ్బంది సమన్వాయంతో పనిచేయడం అభినందనీయమని విద్యుత్ వినియోగదారులు కూడా పొదుపు చర్యలు పాటిస్తూ విద్యుత్తును పొదుపు చేసుకోవాలని ఈ సంవత్సరం విద్యుత్ కొరత కూడా కొంచెం మోతాదులో ఉండడం ద్వారా విద్యుత్ని కూడా అందరూ ఆధార్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు అమ్మవారి కృప అందరి మీద ఉండాలని ఉట్కూరి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తి, ఐకమత్యం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేలా దుర్గామాత పూజలు నిర్వహించడం ఆనందదాయకమని భక్తులు పేర్కొన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ అధికారులు టీజీఎస్ పిడిసిఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ జితేష్ పీ పాటిల్ కార్పొరేషన్ కార్యాల సిబ్బంది డైరెక్టర్ నరసింహులు సిసిఈ బాలస్వామి సిఇ రవికుమార్ ఎస్సు ఈ శ్రీనివాసులు డి ఈ ఎం అండ్ పి ప్రభాకర్ ఏ ఇల్లు శ్రీధర్ రెడ్డి రాజు స్వాతి కార్యవర్గ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భీమవరంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ వంట్లా రమేష్

**సత్తుపల్లి అక్టోబర్ 19( వుదయం ప్రతినిధి)**



వేంసూరు మండల పరిధిలోని భీమవరం గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వంట్లా రమేష్ ప్రత్యేక పూజలు జరిపించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గరిగంటి రాంబాబు వార్డు మెంబర్లు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీస్ కార్యాలయంలో ఆయుధ, వాహన పూజలు



**ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు**

**జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్**

**నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబరు 19:**

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయుధ, వాహన పూజలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో ఆయుధ పూజలు, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ (ఎం.టీ.) విభాగంలో వాహన పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఐపీఎస్ ప్రత్యేక పూజల్లో పాల్గొని జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ రంగాల్లో జిల్లా ప్రజలు అభివృద్ధి సాధించాలని కోరారు. ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సోదరభావంతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో కీలకమైన ఆయుధాలకు ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.

అనంతరం ఎం.టీ. విభాగంలోని పోలీసు వాహనాలకు పూజలు చేశారు. నేరాల నియంత్రణ, అత్యవసర సమయాల్లో సత్వర సేవలు అందించడంలో వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ నాగరాజు, డీసీఆర్బీ సీఐ శ్రీనునాయక్, నల్లగొండ వన్‌టౌన్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఐలు సంతోష్, శ్రీను, నరసింహ, సురప్పనాయుడు, హరిబాబు, కళ్యాణ్‌రాజ్ తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 18**

అందరిలో చెడు తొలగి మంచి ఆలోచనలతో ముందుకు సాగాలి. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా స్వీకరించే గొప్ప సంస్కృతి మనది. పాలపిట్ట, జమ్మి చెట్టును రాష్ట్ర చిహ్నలుగా గుర్తించిన ఘనత కేసీఆర్ దే. దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి. ఈ విజయదశమి అందరికీ విజయాలు చేకూర్చాలి. ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు.



## ప్రజల జీవితాల్లో విజయదశమి వెలుగులు నింపాలి

- రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబరు 19:**

రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని మంత్రి కోరారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు. రైతులు, కార్మికులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు విజయదశమి శుభాలను తీసుకురావాలని ఆకాంక్షించారు. పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం, మానవతా విలువలను పెంపొందించుకుంటూ పండుగను జరుపుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని, ప్రజల ఆశయాలు నెరవేరాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తోందని తెలిపారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో భిక్షం గౌడ్

**బీజేపీ అభ్యర్థిగా ఖరారైనట్లు**

**నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 19**



ఖమ్మం–నల్లగొండ–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భిక్షం గౌడ్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దింపనున్నట్లు ప్రచారం జరుగుతోంది. పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన అభ్యర్థిత్వంపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. అయితే, అభ్యర్థిత్వంపై పార్టీ నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు భిక్షం గౌడ్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. బీజేపీ ముఖ్య నేతలతో ఆయన జరిపిన చర్చల నేపథ్యంలో అభ్యర్థిత్వంపై ఊహాగానాలు ఊపందుకున్నాయి. బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు అవకాశం కల్పించాలనే అంశం కూడా పార్టీ పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయులు, ఇతర పట్టభద్రుల మద్దతు పొందడంపై ప్రధాన పార్టీలు దృష్టిసారిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భిక్షం గౌడ్ పేరు తెరపైకి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. బీజేపీ అధిష్ఠానం అధికారికంగా ఎవరిని ప్రకటిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# మాదిగ ఉద్యోగుల సమైక్య నూతన కార్యవర్గ సమావేశం

- జిల్లా, డివిజన్ కమిటీల బలోపేతానికి నిర్ణయం
- జిల్లా అధ్యక్షుడు వడ్డే రాజు, ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య




**నల్లగొండ జిల్లా వుదయం ప్రతినిధి, అక్టోబరు 19:**

నల్లగొండ జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య నూతన కార్యవర్గ సమావేశం సోమవారం స్థానిక ఆల్ఫా కళాశాల భవనంలో జిల్లా అధ్యక్షుడు వడ్డే రాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి సమైక్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లెపాక వెంకన్న ముఖ్యఅతిథిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడి సైదులు విశిష్ట అతిథిగా, కార్యదర్శి లంకపల్లి నగేష్, జాతీయ కార్యవర్గ నాయకుడు బొజ్జ వేణుగోపాల్ గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ కార్యవర్గానికి వీడ్కోలు పలికి, సేవలను అభినందిస్తూ సన్మానించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించి సన్మానించారు. సమైక్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు వివిధ డివిజన్లలో కమిటీల నియామక బాధ్యతలను అప్పగించారు. నకిరేకల్, నల్లగొండ డివిజన్ కమిటీలను పూర్తి చేశారు. నకిరేకల్ డివిజన్ అధ్యక్షుడిగా నకరికంటి గోపిని ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గంలో కొత్త సభ్యులకు బాధ్యతలు అప్పగించడంతో పాటు, సంస్థ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించేందుకు పలు తీర్మానాలు చేశారు. సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షుడిగా కొత్తపెల్లి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులుగా బొజ్జ అనిల్‌కుమార్, దైద నాగేందర్, చిలుమూరి సుధాకర్‌లను నియమించారు. చీఫ్ అడ్వైజర్‌గా కత్తుల రాంబాబును నియమించారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పులి కట్టి భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింత ఎల్లయ్య, జిల్లా కోశాధికారి సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు గుండ్లపల్లి నాగరాజు, పల్లె కోటేశ్వరి, దైద వీరు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మామిడి లింగస్వామి, జిల్లా జాయింట్ సెక్రటరీ మైన ఊషయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల లిఫ్ట్ 1,2 విషయంలో చేసిన ఆరోపణలపై తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకులు

**సత్తుపల్లి అక్టోబర్ 19( వుదయం ప్రతినిధి)**



వేంసూరు లిఫ్ట్ 1 లిఫ్ట్ 2 కి సంబంధించిన వేంసూరు మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు లిఫ్ట్ విషయంలో చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. లిఫ్ట్ మేనేజ్మెంట్ కొరకు రైతుల భాగ్యస్వామ్యంతో లిఫ్ట్ ప్రారంభించినప్పటి నుంచి గతంలో పనిచేసిన చైర్మన్ ల నుంచి వస్తున్న ఆనవాయితీ ప్రకారం లిఫ్టు నడుపుట కొరకు గత 30 సంవత్సరాల నుంచి లిఫ్ట్ మెయింటెనెన్స్ కొరకు రైతుల నుండి నామమాత్రపు రుసుము తీసుకోవటం జరుగుతుందని. గతంలో పనిచేసిన కొంతమంది చైర్మన్ల నిర్లక్ష్యం చేయడం వలన దాని రిపేర్లు ఎక్కువగా చేసి నడుపుతున్నామన్నారు .కొంతమంది నాయకులు కావాలని దురుద్దేశంతో రైతులను రెచ్చకొడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని. కానీ రైతులకు సీరియల్ వారీగా ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారి పంట పొలాలకు నీరు అందిస్తూ వారి పంట పొలాలను కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. దీనికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాఘవయ్య దయానంద్ సహకారంతో రైతుల కోసం లిఫ్టుల ద్వారా నీరు అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయ సోమిరెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు కాస చంద్రశేఖర్ రెడ్డి కన్మత రెడ్డి రంగారెడ్డి ఎస్డి ఇబ్రహీం పి శ్రీనివాసరెడ్డి ఎండి ఫక్రుద్దీన్ మేడ వెంకటేశ్వరరావు మల్లిలి నరసింహస్వామి దిండి చెన్నారావు షేక్ మొయినుద్దీన్ కంకట కృష్ణమూర్తి ఎండి అక్బర్ ఈడ పిచ్చయ్య ఎస్కే నిజాముద్దీన్ డి శ్రీను కర్రీ నాగేశ్వరరావు కే అశోక్ ఎన్ శ్యాంబాబు తదితరులు ఉన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ లో గెలు పొందిన 3 వ జట్టుకి బహుమతి అందజేత



**దమ్మపేట అక్టోబర్ 19, (వుదయం ప్రతినిధి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామం లో అంబేద్కర్ యూత్ కమిటీ వారు 2 రోజులు నుండి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించి, సోమవారం చివరిరోజు వాలీబాల్ టోర్నమెంట్ కి హాజరు అయ్యి గెలుపోంధీన జట్టుకి బహుమతిని అంధజేసిన బి.ఆర్.ఎస్.పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం .ఈ సంధర్భంగా ఆయన మట్లాడుతు క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని ఆటలో క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకారించాలని సోయం వీరభద్రం అన్నారు.అనంతరం సోయం వీరభద్రం కు క్రీడా నిర్వాహకులు శాలువతో సత్కరించారు .ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు,అంకథ ఉమామహేశ్వర రావు,కునుసోత్ రూప్‌సింగ్,తిరువీధుల జేమ్స్, యార్లగడ్డ శ్రీనివాసరావు,గద్దాల సాయి కుమార్ పలువూరు పాల్గొన్నారు.

# మంథని నుంచి లడఖ్‌కు 6,500 కి.మీ. సోలో బైక్ యాత్ర

**ఉమ్లింగ్ లా, ఖర్దుంగ్ లా పాస్‌లను అధిరోహించిన శివకుమార్ సంగే**

**మంథని, అక్టోబర్ 19: వుదయం ప్రతినిధి**




పెద్దపల్లి జిల్లా మంథనికి చెందిన శివకుమార్ సంగే తన బజాజ్ డొమినార్ 400 బైక్‌పై 6,500 కిలోమీటర్ల సోలో బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. మంథని నుంచి హైదరాబాద్, శ్రీనగర్ మీదుగా లడఖ్ చేరుకుని, తిరుగు ప్రయాణంలో మనాలి మార్గం ద్వారా స్వస్థలానికి చేరుకున్నారు. ఈ యాత్రలో 19,024 అడుగుల ఎత్తులోని ఉమ్లింగ్ లా, 17,582 అడుగుల ఎత్తులోని ఖర్దుంగ్ లా పాస్‌లను అధిరోహించి సాహసాన్ని చాటుకున్నారు. తీవ్రమైన చలి, ఆక్సిజన్ కొరత, క్లిష్టమైన పర్వత మార్గాలను ఎదుర్కొంటూ చిన్ననాటి కలను సాకారం చేసుకున్నట్లు శివకుమార్ తెలిపారు. స్వస్థలానికి చేరుకున్న ఆయనకు స్నేహితులు ఘనంగా స్వాగతం పలికారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు

ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 16 ఫిర్యాదులు వినతులు అందాయని వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కె వై ప్రసాద్ ఆర్డీఓలు మధు



సూదన్ జిల్లా అధికారులు వివిధ శాఖల అధికారులు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## ధర్మపురి కాళికా మాత ఆలయంలో ఘనంగా శరన్నవారాత్రోత్సవాలు

**అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమం**

**ధర్మపురి,అక్టోబర్ 19(వు దయం ప్రతినిధి):**



ధర్మపురిలోని కాళీ మాత ఆలయంలో శరన్నవారాత్రోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో అమ్మ వారికి పూజారి సంజీవ్ స్వామి ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు, అభి షేకాలు నిర్వహించారు. అనంతరం లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమం చేపట్టారు. మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో భక్తులు,భవానీ దీక్షాధా రులు పాల్గొని తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు.

## ధర్మపురిలో వాసవి మాత ఆలయంలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు

**ఘనంగా చండీ హోమం**

**ధర్మపురి,అక్టోబర్19(వుదయం ప్రతినిధి):**



ధర్మపురి పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యాన్న సత్రంలో కొలువైన వాసవి మాత దేవాలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు అ త్యంత వైభవంగా కొనసాగుతు న్నాయి.సోమవారం అమ్మవారి సన్నిధిలో చండీ హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితులు బొజ్జ సంపత్ కుమార్,నంబి అరుణ్ కుమార్, సతీష్,శంకర్ శాస్త్రోక్తంగా చండీ హో మాన్ని నిర్వహించారు.హోమం అనం తరం ఆర్య వైశ్య నిత్యాన్న సత్రం ఆధ్వ ర్యం లో భక్తుల కోసం భారీగా అన్న దాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పిన్న శ్రీనివాస్ మాట్లాడుతూ దేవీ నవరాత్రి ఉత్స వాల్లో భక్తులు అంకితభావంతో పాల్గొంటున్నారని,అమ్మవారి పూజా కార్యక్రమాలకు అహర్నిశలు సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు, ఆర్య వైశ్య మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అమ్మ వారి పూజా కార్యక్రమాలు నిర్వ హిస్తున్న వేద పండితుడు బొజ్జ సంపత్ కుమార్ ఆదివారం జరి గిన బ్రాహ్మణ సంఘం ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎన్ని కైన సంద ర్భంగా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపా రు.చండీ హోమంలో పట్టణంలోని ఆర్యవై శ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గునిశెట్టి రవీందర్, కోశాధికారి కొండ రవీందర్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సాయిని శ్రీనివాస్, మండల కోశాధికారి గునిశెట్టి అంజన్న, ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు సాయిని సత్యనారాయ ణ,కోశాధికారి జక్కు దేవేందర్, మహిళా సంఘం అధ్యక్షురాలు గందె పద్మ, రేణిగుంట లక్ష్మి ,కొండ భవాని తదిత రులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి కృష్ణారావు విజేత దంపతులు

**కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అనునిత్యం నిర్వహిస్తున్న సుదర్శన హవనం (హోమం) సోమవారంతో పరిసమాప్తమై పూర్ణాహుతి వేడుకలు నిర్వహించగా ఇట్టి వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఆయన సతీమణి విజేత కుమారుడు ఆశ్విత్ తో కలిసి ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహ చారి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని అందజేసి వేద ఆశీర్వచనాన్ని అందించారు అనంతరం నిర్వహించిన పూర్ణాహుతి వేడుకల్లో జువ్వాడి కృష్ణారావు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం అయినటువంటి శ్రీ వేంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు ఎతిరాజం నర్సయ్య ధర్మకర్తలు నేతి శ్రీనివాస్ కటుకం దివాకర్ కోట గంగాధర్ చిట్యాల పద్మ గోడికె రాములు చిలువేరి విజయ్ కుమార్ ఆలయ ఈవో ఎం విక్రమ్ ఆలయ ప్రధానార్చకులు బీర్నంది నర్సింహాచారి భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## దుర్గామాత సేవా సమితి ఆధ్వర్యంలో తిమ్మాపూర్‌లో ఘనంగా చండీ హోమం అన్నదానం

**తిమ్మాపూర్,అక్టోబర్19(వు దయం ప్రతినిధి):**



మండలంలోని తిమ్మాపూర్‌లో దుర్గామాత సేవా సమితి ఆధ్వ ర్యంలో,ఆర్య వైశ్య సంఘం మం డల అధ్యక్షుడు సాయిని శ్రీనివా స్ నేతృత్వంలో స్థానిక రామా లయం వద్ద అమ్మవారికి అత్యం త భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించారు.లోక కల్యాణం, గ్రామ ప్రజల సుభిక్షం కోరుతూ వేద పండితుల మంత్రోచ్ఛారణ ల మధ్య ఈ యజ్ఞం కన్నుల పండువగా సాగింది. హోమం అనంతరం భక్తుల కోసం శ్రీనివా స్ తన సొంత ఖర్చులతో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు.ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదా లు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, సంఘం ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొ న్నారు.

## అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

**కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణ మున్సిపాలిటీలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ లో స్థానిక వార్డు కౌన్సిలర్ సింధుజ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ స్థానిక అవార్డు కౌన్సిలర్ సింధుజ శేఖర్ రెడ్డి లతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు సోమవారం సాయంత్రం నుండి ప్రారంభమైన వేడుకల్లో మహిళలు అలుపులేకుండా ఆడి పాడారు సాయంత్రం నుండే మహిళలు నూతన వస్త్రాలతో అందంగా ముస్తాబై బతుకమ్మను కోలాటలతో డిజె పాటలతో ఆడుతూ పడుతూ ఆనందం గడిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ పండుగ బతుకమ్మ చివరి రోజు రకరకాల పూలతో పెద్ద బతుకమ్మను పేర్చి గౌరమ్మకు తొమ్మిది రకాల పిండి వంటలు నైవేద్యంగా సమర్పిస్తారు మహిళలు బతుకమ్మ ఆడిపాడి అనంతరం నిమార్జనం చేసి వాయినాలు ఇచ్చి పుచుకుంటారని తెలిపారు బతుకమ్మ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అందరు సంతోషంగా గడిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఎకిన్ పూర్ వార్డు కౌన్సిలర్ సింధుజ శేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీ చాటుకున్న పారిశుద్ధ్య కార్మికుడు రాజేష్

**కోరుట్ల అక్టోబర్ 18 (వుదయం ప్రతినిధి)**



సోమవారం ఉదయం కోరుట్ల పట్టణ ఆదర్శనగర్ నుండి మెయిన్ రోడ్ లో పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నటువంటి పారిశుద్ధ్య కార్మికుడు మహంకాళి రాజేష్ పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న సమయంలో రోడ్ పై సెల్ ఫోన్ దొరికింది ఇట్టి విషయమై మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ కు తెలియజేయగా అట్టి సెల్ ఫోన్ ను మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీనివాస్ కు అందజేశారు ఫోన్ గురించి వివరాలు తెలుసుకుని మున్సిపల్ కమీషనర్ రాఘవేంద్ర ఆదేశాల మేరకు సంబంధిత సెల్ ఫోన్ యజమాని కి అందజేశారు నిజాయితీగా వ్యవహరించిన పారిశుద్ధ్య కార్మికుడైన మహంకాళి రాజేష్‌ను కమిషనర్ , పలువురు అభినందించారు

## అమెరికా గడ్డపై తెలంగాణ బతుకమ్మ జాతర.. ఆస్టిన్‌లో సంబరాల జోరు!

**వేములవాడ, అక్టోబరు 19 (వుదయం ప్రతినిధి) :**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు అమెరికాలోని ఆస్టిన్‌లో అంబరాన్నంటాయి. తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ పార్కులో నిర్వహించిన వేడుకలు తెలంగాణ ఆడపడుచుల ఆటపాటలు, సంప్రదాయ బతుకమ్మ పాటలతో కోలాహలంగా సాగాయి. విదేశీ గడ్డపై తెలంగాణ సంస్కృతిని చాటిచెబుతూ నిర్వహించిన ఈ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలు, యువతులు, చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో సందడి చేశారు. డీజే హోరు, బ్యాండ్ బాజాల నడుమ ఉత్సాహంగా సాగిన వేడుకలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. తెలంగాణ మట్టిలో పుట్టిన పూల పండుగను వేల మైళ్ల దూరంలోని అమెరికాలోనూ అదే సంప్రదాయ వైభవంతో జరుపుకోవడం విశేషం.భారత్ నుంచి వచ్చిన స్థానికుల తల్లిదండ్రులు, బంధువులు సైతం వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. ఆస్టిన్‌లో నివసిస్తున్న తెలుగు వారితో పాటు పలువురు ఎన్నారైలు, అతిథులు ఈ సంబరాల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి గొప్పదనాన్ని అందరికీ తెలియజేస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఫోరం సభ్యులు తెలిపారు.విదేశీ గడ్డపై తెలంగాణ సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు, తెలుగు వారందరినీ ఒక్కతాటిపైకి తీసుకురావడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇతర సంస్థలు కూడా బతుకమ్మ వేడుకలను నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఆస్టిన్‌లో జరిగిన ఈ సంబరాలు తెలంగాణ సంస్కృతి వైభవాన్ని మరోసారి చాటిచెప్పాయి.

## ఆర్యవైశ్య సంఘం భవనానికి రూ.50 లక్షల విలువైన10 గుంటల భూమి విరాళం

**మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సాయిని శ్రీనివాస్**

**ధర్మపురి,అక్టోబర్18(వుదయం ప్రతినిధి):**



ధర్మపురి పట్టణంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సాయిని.శ్రీనివాస్ తన ఉదార తను చాటుకున్నారు.బతుక మ్మ పండుగ పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం భవనానికి 10 గుంటల భూమిని సుమారు రూ.50 లక్షల విలువైనది విరా ళంగా అంద జేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ గొప్ప నిర్ణయం పట్ల ఆర్యవైశ్య సం ఘం పట్టణ అధ్యక్షుడు పిన్ని శ్రీనివాస్, కమిటీ సభ్యులు హ ర్షం వ్యక్తం చేశారు. సమాజసే వలో భాగంగా సంఘం భవి ష్యత్తు అవసరాల కోసం ఇంత భారీ మొత్తంలో భూమిని విరా ళంగా అందించిన సాయిని. శ్రీనివాస్‌ను వారు ప్రత్యే కంగా అభినందించి,కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో గుని శెట్టి రవీందర్,కొండ రవీందర్, గునిశెట్టి.అంజన్న, పప్పుల శీను,రంగ.శ్రీనాథ్,కొండ.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, మహిళా సంఘాల భవనాలకు రూ.2.52 కోట్ల నిధులు

**మంత్రి శ్రీధర్‌బాబుకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞతలు**

**ముత్తారం (మంథని):**



ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో అంగన్‌వాడీ భవనాలు,స్వయం సహాయక మహిళా సంఘాల (వీఓ) భవనాల నిర్మాణానికి విబి–జి, రామ్ జి(MGNREGA) నిధుల నుంచి రూ.2.52 కోట్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ తరుపున మండల అధ్యక్షుడు బాలాజి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ.. మంథని ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు ముత్తారం మండల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమన్నారు.ఈ నిధులతో గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు అవసరమైన భవనాల నిర్మాణం చేపట్టేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు మహిళా సంఘాల బలోపేతానికి ఈ నిధులు దోహదపడతాయని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ మంథని నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబుకు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు దొడ్డ బాలాజీ పేర్కొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్**

**జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**



భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఈనెల 21 నుంచి డిసెంబర్ 31 వరకు కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన "ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన" "ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన " కోసం జిల్లా పరిధిలో ఉన్న అర్హులైన వారందరూ నమోదు చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్ అన్నారు సహజ మరణం ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఆర్థిక భరోసా ఇస్తుందని ఆయన అన్నారు కార ్యక్రమ ంలో భాగంగా జిల్లా పరిధిలోని అన్ని బ్యాంకుల బ్రాంచీలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఖచ్చితంగా శిబి .రాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలని రీ కేవైసీ పెండింగ్ కూడా పూర్తి చేయాలని సూచించారు ఇప్పటికే అన్ని బ్యాంకుల ఉన్నతాధికారులతో మాట్లాడి తదనుగుణంగా కార్యచరణ రూపొందించామని అమలు పరచడానికై తగు ప్రణాళిక సిద్ధం చేసినట్లుగా తెలిపారు.

## ధర్మపురిలో మహా శక్తి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా చండీ హోమం..

**పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయ కులు దామెర రామ్ సుధాకర్ రావు**

**ధర్మపురి,అక్టోబర్ 19(వు దయం ప్రతినిధి):**



నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుకుని ధర్మపురిలో ఆధ్యా త్మిక శోభ సంతరించుకుంది. ఉత్సవాల్లో భాగంగా సోమవా రం మహాశక్తి సేవాసమితి ఆధ్వర్యంలో వేద పండితులు మధు.నటరాజ్, పెండ్యాల. అశ్విన్ పెండ్యాల.రాజేష్,బావి.రాజేష్ అత్యంత భక్తిశ్రద్ధలతో చండీ హోమం నిర్వహించగా బీజేపీ రాష్ట్ర నాయ కులు దామె ర.రాంసుధాకర్ రావు హోమనికి అవసరమైన హోమ సామగ్రిని అందజేశారు.లోక కల్యాణం కోసం, ప్రజల సుభిక్షం కోసం అమ్మవా రిని ప్రార్థించి హోమ గుండంలో పూర్ణాహుతి సమ ర్పించారు.మహా శక్తి సేవాసమితి చేపట్టిన ఈ ధార్మిక కార్యక్రమం పట్ల ఆయన నిర్వాహకులను అభినం దిం చారు. కార్యక్ర మంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, భవాని దీక్షా పరులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఆయుష్ శాఖలో 8 ఉద్యోగాలు

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**

జాతీయ ఆయుష్ మిషన్ పరిధిలో జగిత్యాల జిల్లాలో 8 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ తెలిపారు ఇందులో మెడికల్ ఆఫీసర్లు ఫార్మసిస్ట్ సైకలాజికల్ కౌన్సిలర్ యోగా ప్రొఫెషనల్ మల్టీ పర్పస్ వర్కర్ పోస్టులు ఉన్నాయి ఈ నెల 22 నుండి 27వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు పూర్తి వివరాలకు jag-tial.telangana.gov.in వెబ్ సైట్ ను సందర్శించాలని సూచించారు.



## రిజిస్ట్రేషన్లో పోషణ కింద రాయించాలి

**సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**

వయో వృద్ధులైన తల్లిదండ్రులు తమ ఆస్తులకు సంబంధించిన విషయాల్లో తమ పిల్లలకు గిఫ్ట్ డీడ్ తదితర రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడు దస్తా వేజుల్లో పోషణ కింద అని రాయిస్తే భవిష్యత్ లో మంచిదని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సూచించారు అసోసియేషన్ కార్యాలయంలో దసరా పండుగ సందర్భంగా 12 మంది నిరుపేద వృద్ధులకు నూతన వస్త్రాలు నిత్యావసర సరుకులు హరి అశోక్ కుమార్ అందజేశారు అనంతరం ఆయన తమ కొడుకులచే నిరాధరణకు గురయ్యి వచ్చిన వృద్ధ తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతూ ఆస్తులకు సంబందించిన రిజిస్ట్రేషన్ లలో " నీవు నా పోషణ, సంరక్షణ తదితర భాధ్యతల పట్ల శ్రద్ధ వహించని పక్షంలో గిఫ్ట్ డీడ్ చేసిన ఇట్టి ఆస్తిని తిరిగి తీసుకోగలను అనే షరతు పెట్టి రాయిస్తే మంచిదని సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి జిల్లా నాయకులు బొల్లం విజయ్ అశోక్ రావు యాకూబ్ ప్రకాష్ రావు తదిత రులు పాల్గొన్నారు.

## నల్లగొండ నియోజవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 19**



విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ పట్టణ ప్రజలతో పాటు జిల్లా ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను జరుపుకుంటామని, ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగలను ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో పయనిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. పట్టణం మరింత అభివృద్ధి సాధించాలని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆకాంక్షించారు.

## వాషింగ్టన్ డి.సి.లో ఘనంగా బతుకమ్మ, దసరా వేడుకలు



**గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దంపతులు**

**పెద్దపల్లి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**

అమెరికాలోని వాషింగ్టన్ డి.సి.లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ, దసరా వేడుకల్లో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గారు, దాసరి పుష్పలత రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ కల్వల విశ్వేశ్వర్ గారు, కార్యవర్గ సభ్యులు దాసరి మనోహర్ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ, మొట్టమొదటగా పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, దసరా పండుగలను విదేశాల్లో సైతం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ మాతృభూమి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, బతుకమ్మ, దసరా వంటి పండుగలను భావితరాలకు పరిచయం చేయడం ద్వారా తెలంగాణ మూలాలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి, ఐక్యతను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర్ గారు, కార్యవర్గ సభ్యులు, అమెరికాలో నివసిస్తున్న తెలంగాణవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**పాల్గొన్న ప్రభుత్వ విప్ విజయరమణారావు**

**పెద్దపల్లి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు పెద్దపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో, శాంతినగర్‌లో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బతుకమ్మ ఘాట్లను సందర్శించి, ఆడపడుచుల మధ్య పండుగ సంబరాల్లో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరామరావు తెలంగాణ ఆడపడుచులకు, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూల పండుగ బతుకమ్మ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయతకు, ఐక్యతకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ వేడుకలు ఆటపాటలు, కోలాటాలతో పండుగ వాతావరణాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, పట్టణ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## 23న కలెక్టర్ ముట్టడి విజయవంతం చేయండి

**పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్**

**కోరుట్ల అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి)**



భారతీయ జనతా పార్టీకథలాపూర్ మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో కథలాపూర్ మండల పార్టీ కార్యాలయంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ విచ్చేయగా వారిని ముందుగా కథలాపూర్ మండల శాఖ శాలువా తో సన్మానించింది అనంతరం వారు మాట్లాడుతూ రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం ఈ నెల 23వ తేదీన భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టిందని ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద మొత్తంలో రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు సీనియర్ నాయకులు గాందారి శ్రీనివాస్ పిడిగు ఆనంద్ రెడ్డి దండిక లింగం నరెడ్ల రవి కాసోజి ప్రతాప్ ఆరే శివ రాంసింగ్ ప్రసాద్ ప్రవీణ్ సాయిరెడ్డి ప్రభు నర్సయ్య రాజేష్ అజయ్ భారతీయ జనతా పార్టీ భారతీయ జనతా యువ మోర్చా వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక అధ్యక్షులుగా వెలుగు జాకబ్

**అశ్వారావుపేట, అక్టోబర్ 19 , (వుదయం ప్రతినిధి)**



అశ్వారావుపేట తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక నియోజక వర్గం అధ్యక్షులుగా అశ్వారావుపేట మండల కేంద్రానికి చెందిన వెలుగు జాకబ్ ను నియమించడం జరిగినది. ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక అధ్యక్షులు బట్ట రామచంద్రనాయక్ అన్నారు. నియోజక వర్గములోని ప్రతి ఉద్యమ కారుడికి ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ ఫలాలు(వెసులుబాటు) అందే విధంగా చర్యలు గైకొని ఉద్యమంలోపాల్గొన్న వారందరిని ఆన్లైన్లో రిజిష్టర్ చేయించుకునే విధంగా చర్యలు చేపట్టాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, రాష్ట్ర ప్రభుత్వం అనేక ఆర్థిక ఇబ్బందులలో ఉన్నప్పటికి ఉద్యమకారులకు ఇచ్చిన హామి నిలబెట్టుకొనేందుకు ఎంతో వ్యయప్రయాసాలను భరిస్తూ ఉద్యమకారులను న్యాయం చేయడానికి సంకల్పించినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కమిటి తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఆయన అన్నారు. డివిజన్లోని అన్ని మండలాలకు, మండల బాధ్యులను నియమించి అందరికి ప్రభుత్వం ఇవ్వనున్న ఉద్యమకారులకు ఇవ్వనున్న సంక్షేమ పథకాలు అందేవిధంగా వెలుగు జాకబ్ నేతృత్వంలో కృషి జరగాలని అన్నారు . ఈ సందర్భంగా వారికి ఇచ్చిన బాధ్యతలను విజయవంతంగా నెరవేరుస్తానని వెలుగు జాకబ్ అన్నారు.

# టీజీపీఎస్సీ ఆన్‌లైన్ సీబీఆర్‌టీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం**

**మహబూబ్‌నగర్, వుదయం ప్రతినిధి అక్టోబర్ 19**

ఈ నెల 24, 26 తేదీల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.ఎస్.సి) నిర్వహించే అసిస్టెంట్ సైంటిస్ట్ గ్రేడ్–II, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) నియామక పరీక్షలను తొలి సారిగా ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సి.బి.ఆర్.టి) విధానంలో నిర్వహిస్తున్నందున, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. జిల్లాల వారీగా చేపట్టిన ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, అక్రమాలకు తావులేకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించి, సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరాతోపాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, ఆర్టీసీ రవాణా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి: అదనపు కలెక్టర్ హరిప్రియ**

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ మాట్లాడుతూ, టీజీపీఎస్సీ నిర్వహించే ఆన్‌లైన్ సీబీఆర్‌టీ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్‌లోని జయప్రకాష్ ఇంజినీరింగ్ కళాశాల, ఎం.ఎస్ ఏస్ ఇన్ఫోటెక్, ఫాతిమా విద్యాలయాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో అక్టోబర్ 24, 26 తేదీల్లో ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో మొత్తం 640 మంది అభ్యర్థులు కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్ల నియామకాన్ని ముందుగానే చేపట్టాలని సూచించారు. అవసరమైన సిబ్బందిని పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలల నుంచి సమకూర్చుకోవాలని, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమన్వయం చేసుకుని సిబ్బంది వివరాలను సేకరించాలని తెలిపారు. చివరి నిమిషంలో సిబ్బంది కొరత ఏర్పడకుండా అదనపు ఇన్విజిలేటర్లను ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, ఇతర సాంకేతిక సదుపాయాలను ముందుగానే తనిఖీ చేయాలని, పరీక్ష ప్రారంభానికి ముందే అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిచేయాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థుల రాకపోకలకు అనుకూలంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ హరిప్రియ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. శ్రీనివాసులు, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.






## నల్లగొండ పట్టణ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**బీజేపీ రాష్ట్ర నాయకులు**
**పిల్లి రామరాజు యాదవ్ ఆకాంక్ష**

**నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి అక్టోబర్ 19**



నల్లగొండ: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నల్లగొండ జిల్లా ప్రజలకు బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజు దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి విజయదశమి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని కోరారు. జిల్లా ప్రజలందరూ పరస్పర ప్రేమాభిమానాలు, ఐకమత్యం, సోదర భావంతో ముందుకు సాగాలని పిల్లి రామరాజు యాదవ్ ఆకాంక్షించారు. రైతులు పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, యువత ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. విజయదశమి పండుగ ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలని, నల్లగొండ జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షిస్తూ మరోసారి జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమం

**జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**



తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్ఠు వ్యాధి కేసుల గుర్తింపు ప్రచార కార్యక్రమం ఎల్ సి డి సి నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అక్టోబర్ 22 నుంచి నవంబర్ 4 వరకు 14 రోజుల పాటు ఈ ప్రత్యేక సర్వే, అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నారు అని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్ అన్నారు. కార్యక్రమం ప్రధాన ఉద్దేశం సమాజంలో గుర్తించబడకుండా ఉన్న కుష్ఠు వ్యాధి కేసులను ముందస్తుగా గుర్తించి, బాధితులకు సకాలంలో వైద్య చికిత్స అందించడం. ఇందులో భాగంగా ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కుష్ఠు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పిస్తూ, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించనున్నారు. మన జిల్లాలో సర్వే చేస్తున్న ఆశ వర్కర్లు 728 మంది సబ్ సెంటర్స్ 118 ఏర్పాటు చేసినట్టు అదనపు కలెక్టర్ తెలిపారు . చర్మంపై స్పర్శజ్ఞానం తగ్గిన మచ్చలు, చేతులు లేదా కాళ్లలో తిమ్మిరి వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. కుష్ఠు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి, సరైన చికిత్స తీసుకుంటే వ్యాధి తీవ్రతను నివారించవచ్చు. ఈ వ్యాధికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు . కుష్ఠు వ్యాధి యొక్క కరపత్రాలను డిఎంహెచ్వో నాగేంద్ర తో కలిసి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం డేవిడ్ ఆవిష్కరించారు. కుష్ఠు వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి, వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారికి అండగా నిలవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవగాహనా కలిపిస్తున్నారు . ప్రజలందరూ ఈ ప్రత్యేక సర్వేకు సహకరించి, కుష్ఠు వ్యాధి నిర్మూలనలో ప్రజలు సహకరించాలి అన్ని అన్నారు . ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో నాగేంద్ర డాక్టర్ ప్రోగ్రాం ఆఫీసర్ బి పి ఎం రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గండ్రత్ అరుణ్ కుటుంబాన్ని పరామర్శించిన నరేష్ జాదవ్

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 19:**



తాంసి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గండ్రత్ అరుణ్ తండ్రి గండ్రత్ సుదర్శన్ ఇటీవల మృతి చెందడంతో డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ కప్పర్ల గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుదర్శన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అరుణ్, కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**గండ్రత్ సుజాత–ఆశన్న కుటుంబానికి పరామర్శ**

ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో నివాసముంటున్న గండ్రత్ ఆశన్న కుటుంబాన్ని డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ పరామర్శించారు. ఆశన్న సోదరుడు గండ్రత్ సుదర్శన్ ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, డీసీసీ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి బెజ్జంకి అనిల్ కుమార్, డీసీసీ జనరల్ సెక్రటరీ, కార్యాలయ ఇన్‌చార్జి గౌలి సంజయ్, తాంసి మండల అధ్యక్షుడు కౌడాల సంతోష్, భీంపూర్ మండల అధ్యక్షుడు దండే సుదర్శన్, ఎస్సీ డిపార్ట్‌మెంట్ జనరల్ సెక్రటరీ బిక్కి గంగన్న, బోథ్ మండల ఉపాధ్యక్షుడు ఎండీ రఫీ, గుడిహత్నూర్ మాజీ అధ్యక్షుడు అంకత్ రవి, బోరిగాం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి, శామెందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఉత్తమ బతుకమ్మ పురస్కారాల కార్యక్రమం

- **వినూత్న రీతిలో బతుకమ్మల అలంకరణ**
- **అభినందించిన జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి**

**కామారెడ్డి, అక్టోబర్ 19 (వుదయం ప్రతినిధి):-**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఐవిఎఫ్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ పండుగ పురస్కారాల కార్యక్రమాన్ని విద్యానగర్ కాలనీలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ మహిళా సాధికారికకు, సామాజిక ఐక్యతకు, మహిళల గౌరవానికి ప్రతీకని సాంప్రదాయాలను గౌరవించి భవిష్యత్తు తరాలకు అందజేయాలని ఉత్తమ బతుకమ్మలను తీర్చిదిద్దిన వారందరికీ బహుమతులను అందజేసి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్ చంద్రకళలు మాట్లాడుతూ, మహిళలను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అన్నదాన కార్యక్రమాలను, ఉత్తమ విద్యార్థుల అభినందన సభ, సామాజిక సేవా కార్యక్రమాలను ఐవిఎఫ్ జిల్లా విభాగం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్ అర్చన, కోశాధికారి కస్వ వెంకన్న లలిత, యువజన విభాగం అధ్యక్షుడు ఎర్రం ఈశ్వర్, మహిళా విభాగం అధ్యక్షురాలు బుక్క రజని, ప్రధాన కార్యదర్శి గజవాడ అన్నపూర్ణ రవికుమార్, ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షుడు ఎల్లంకి సుదర్శన్, ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్ సంధ్య, కూర దిగంబర్ వసంత, కూర సురేశ్ రమ, వీరమల్లి శ్రీనివాస్ సరస్వతి, గంప చక్రపాణి ఉమారాణి, అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## దుర్గా మాత సన్నిధిలో నిత్య అన్నదానం

**దండేపల్లి: అక్టోబర్ 19 (వుదయం విలేకరి)**



దండేపల్లి మండలం చింతపల్లి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయ ఆవరణలో నెలకొల్పిన శ్రీ దుర్గా మాత సన్నిధిలో నిత్యం అన్నదానం కొనసాగిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు దుర్గామాత ప్రతిష్టించిన నుండి నిమజ్జనం వరకు ప్రతి రోజు మధ్యాహ్నం అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి రోజు సాయంత్రం భజన కళాకారులచే భజన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి రోజు ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భవాని మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

**జన్నారం, అక్టోబర్19(వుదయం విలేకరి)**




జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన పెరుగు దుర్గయ్య ఇంటి వద్ద అక్రమంగా నిలువ ఉంచిన టేకు దుంగలను పట్టుకున్నట్లు జన్నారం రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ తెలిపారు.ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ బాబా ఖాదర్ వలీ మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు రేండ్లగూడ గ్రామానికి చెందిన పెరుగు దుర్గయ్య ఇంట్లో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా నిలువ ఉంచిన టేకు దుంగలను పట్టుకున్నామని, వాటి విలువ సుమారు 6000 వరకు ఉంటుందని, పట్టుకున్న కలపను రేంజ్ కార్యాలయానికి తరలించి పెరుగు దుర్గయ్య పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి మమత, బీట్ అధికారి రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

బెజ్జూర్ గ్రామ పంచాయతీలో దసరా పండుగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దుర్గం సరోజ,ఉప సర్పంచ్ రాచకొండ ఆదర్శ్ చేతుల మీదుగా కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు.పండుగ వేళ పారిశుద్ధ్య కార్మికుల సేవలను గుర్తించి సత్కరించడం అభినందనీయమని సర్పంచ్ తెలిపారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న కార్మికులకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సామల తిరుపతి, గుమ్ముల శ్రీనివాస్, కోట రాజన్న,కార్యదర్శి మీసారి వైకుంఠం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు అమీరోద్దీన్, కొండ్ర నరేందర్ గౌడ్, జంగిటి మల్లేష్,రంగు సురేష్ గౌడ్,దుర్గం తిరుపతి పాల్గొన్నారు.



## నవశక్తి దుర్గామాత ఆలయంలో ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి పూజలు

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 19:**

దేవి నవరాత్రుల సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలోని దుర్గానగర్ శ్రీ నవశక్తి దుర్గామాత ఆలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు, పూజారి కిషన్ మహారాజ్ ఆధ్వర్యంలో అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ వద్ద రోగులకు అన్నదానం

**ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు**

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి )**

కాగజ్ నగర్ పట్టణంలోని రైల్వే స్టేషన్ లో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ వైద్య శిబిరం వద్ద సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు రోగులకు, వారి అటెండర్లకు మరియు వైద్య శిబిరం సిబ్బందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా ప్రతిరోజు 300 మందికి అన్నదానం నిర్వహించడం జరుగుతుందని, ఈ అన్నదాన సేవ నవంబర్ 5 వరకు కొనసాగుతుందని తెలిపారు. అక్టోబర్ 21వ తేదీ వరకు కంటి వైద్య శిబిరం నడుస్తుందని, తర్వాత 22వ తేదీ నుండి చెవి ముక్కు గొంతు, 28వ తేదీ నుంచి ఎముకల శస్త్ర చికిత్సలు మరియు పంటి చికిత్సలు జరుగుతాయని, ప్రజలు విరివిగా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్లో గల డైనింగ్ హాల్ లో వైద్య సిబ్బందితో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లైఫ్ లైన్ ఎక్స్ ప్రెస్ సీనియర్ ఆపరేషన్స్ ఆఫీసర్ శ్రీ డా. మనోహర్ రెడ్డి, యోగేష్, రైలు యాత్రి సేవా సమితి సభ్యులు పవన్ బల్దేవా, దేశ్ముఖ సాయి చరణ్, మనోహర్ గౌడ్, రెహాన్ , అతీక్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌కు గుడ్‌బై.. కాంగ్రెస్‌లోకి మాలంగి సర్పంచ్

**డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ సమక్షంలో రాథోడ్ సకారామ్ చేరిక**

**ఆదిలాబాద్, వుదయం ప్రతినిధి, అక్టోబర్ 19:**



నార్నూర్ మండలం మాలంగి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సర్పంచ్ రాథోడ్ సకారామ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదిలాబాద్‌లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు డా. నరేష్ జాదవ్ ఆయనకు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు జిల్లాలో నరేష్ జాదవ్ ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న కృషి తనను ఆకర్షించాయని రాథోడ్ సకారామ్ తెలిపారు. కాంగ్రెస్ విధానాలపై నమ్మకంతోనే పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నరేష్ జాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందన్నారు. పార్టీపై విశ్వాసంతో చేరిన సకారామ్‌కు స్వాగతం పలుకుతున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, డీసీసీ ఆర్గనైజేషన్ ఇన్‌చార్జి బెజ్జంకి అనిల్ కుమార్, తాంసి ఆత్మ చైర్మన్ కౌడాల నారాయణ, డీసీసీ జనరల్ సెక్రటరీ, కార్యాలయ ఇన్‌చార్జి గౌలి సంజయ్, డీసీసీ కార్యదర్శి ఇమ్రాన్ బైగ్, గుడిహత్నూర్ మాజీ అధ్యక్షుడు అంకత్ రవి, బోరిగాం మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎన్ఎస్‌యూఐ టౌన్ అధ్యక్షుడు జంగిలి ప్రవీణ్, శామెందర్, రాదేశ్యం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేకల కాపరిపై ఎలుగుబంటి దాడి

**జన్నారం, అక్టోబర్ 19(వుదయం విలేకరి)**



మండలంలోని హాస్టల్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని నాయక గూడా చెందిన మేక రవి నీ సోమవారం మేకలు మేపుతుండగా ఎలుగుబంటి దాడి చేయడంతో, తనకి తీవ్ర గాయాలయ్యాయి. 108 సిబ్బంది ఎండి రఫీ జాడి రమేష్ లు సమాచారం తెలుసుకొని, సంఘటన స్థలానికి వెళ్లి మేక రవిని హుటాహుటిన, లక్షట్ పేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మేక రవి పరిస్థితి నిలకడగా ఉన్నట్లు 108 సిబ్బంది రఫిక్ జాడి రమేష్ లు తెలిపారు . మేక రవి పేద కుటుంబం కావడంతో అటవీశాఖ అధికారుల స్పందించి అతనికి, సహాయం అందించాలని రవి కుటుంబ సభ్యులకు కోరారు.

## జూరాల నీళ్లు రాక.. విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు!

- **పెట్టుబడులు పెట్టి నష్టపోయిన రైతులు..**
- **ప్రతి ఎకరాకు నష్టపరిహారం చెల్లించాలి**
- **మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్**

**చిన్నంబావి మండలం 19 వుదయం రిపోర్టర్**







రెండు రోజుల్లో నీళ్లు ఇవ్వకపోతే రామన్‌పాడు వద్ద రైతులతో కలిసి ధర్నా, దిగ్బంధం చేస్తామని హెచ్చరిక చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు జూరాల ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు సాగునీరు అందక, మరోవైపు విద్యుత్ కోతలు, లోఓల్టేజీ సమస్యలతో పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసి, వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టినా చివరకు పంటలు కళ్లముందే ఎండిపోతుండటంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సోమవారం చిన్నంబావి మండలంలోని లక్ష్మీపల్లి, చిన్నంబావి, పెద్దదగడ గ్రామాల పరిసరాల్లో రైతుల పొలాలలో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. మినుము, మొక్కజొన్న, మిరప, ఉల్లి తదితర పంటలు సాగు చేస్తున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగునీరు అందక, విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆయన ఎదుట తమ ఆవేదనను వ్యక్తం చేశారు.

**రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని.. లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టా!**

పెద్దదగడ గ్రామానికి చెందిన రైతు జంపుల బోరింగ్ రంగయ్య రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని మినుము పంట సాగు చేశారు. పంట సాగు కోసం దాదాపు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టినట్లు తెలిపారు. జూరాల నీటిపై ఆశలు పెట్టుకుని పంట వేసుకున్నా, కొంతకాలం మాత్రమే నీరు అందిందని, ఆ తర్వాత నీరు రాకపోవడంతో పంట ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని వాపోయారు. . రైతు పరిస్థితిని చూసి చలించిపోయిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆయనను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దని భరోసా ఇచ్చారు. పలువురు రైతులు కూడా తమ పంటలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయామని ఆయనకు వివరించారు.

**నెల రోజులకే సాగునీరు బంద్.. రైతుల ఆశలు ఆవిరి!**

జూరాల ఆయకట్టు కింద ఆరుతడి పంటలు సాగు చేసుకోవచ్చని, అవసరమైన సమయంలో నీరు అందుతుందని రైతులు ఆశించారు. అయితే సుమారు నెల రోజులపాటు మాత్రమే నీరు అందిన తర్వాత సరఫరా నిలిచిపోవడంతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, లోఓల్టేజీ సమస్యలు రైతులను మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. బోరు మోటార్లు సైతం దెబ్బతింటున్నాయని, రాత్రింబవళ్లు పొలాల వద్దే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

**రైతులకు నీళ్లు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు పట్టించుకోరా?**

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాల్లో జూరాల ఆయకట్టు కింద ఉన్న రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆరుతడి పంటలకు నీరు ఇస్తామని చెప్పి, రైతులకు ఆశలు కల్పించి పంటలు సాగు చేయించిన తర్వాత నీరు అందించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. "రైతులకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉంటే ముందుగానే స్పష్టంగా చెప్పాలి. రైతులు పంటలు సాగు చేసుకోవాలా, పొలాలను బీడుగా వదిలేయాలా అనేది నిర్ణయించుకునేవారు. నీళ్లు ఇస్తామని చెప్పి పంటలు వేయించిన తర్వాత రైతులను నట్టేట ముంచడం అన్యాయం" అని ఆయన మండిపడ్డారు. గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా కరపత్రాలు పంపిణీ చేయించి, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా కూడా పంటల సాగుపై సమాచారం ఇచ్చినప్పుడు, రైతులకు అవసరమైన నీటిని అందించే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

**విద్యుత్ కోతలతో మోటార్లు దెబ్బతింటున్నాయి**

విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, లోఓల్టేజీ సమస్యల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. బోరు మోటార్లు సక్రమంగా పనిచేయకపోవడంతో నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించామని, ప్రస్తుతం కనీసం ఆరు గంటలపాటు కూడా సక్రమంగా విద్యుత్ అందని పరిస్థితి నెలకొందని విమర్శించారు.

**రెండు రోజుల్లో నీళ్లు ఇవ్వాలి.. లేదంటే రామన్‌పాడు వద్ద రైతులతో కలిసి దిగ్బంధం చేస్తాం**

సాగునీటి సమస్యపై సంబంధిత చీఫ్ ఇంజినీర్‌తో మాట్లాడగా, రెండు రోజుల్లో నీరు అందిస్తామని అధికారులు తెలిపినట్లు బీరం హర్షవర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే చాలామంది రైతులు నష్టపోయారని, కనీసం ఇప్పటికైనా నీరు అందించి మిగిలిన పంటలనైనా కాపాడాలని కోరారు.రెండు రోజుల్లో రైతులకు సాగునీరు అందించకపోతే రామన్‌పాడు వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని, అవసరమైతే బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్ అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు ప్రాంతానికి చెందినవారమని చెప్పుకోవడం మాత్రమే కాకుండా, ఈ ప్రాంత రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని బీరం హర్షవర్ధన్ రెడ్డి సూచించారు. నీటి సమస్యపై కర్ణాటకకు వెళ్లిన మంత్రులు ఎన్ని టీఎంసీల నీటిని తీసుకువచ్చారు? ఎన్ని వేల ఎకరాల పంటలను కాపాడారు? అనే విషయాలను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రామన్‌పాడు గేట్ల నుంచి నీరు వెళ్తున్న నేపథ్యంలో నెట్టెంపాడు అవసరాలతో పాటు జూరాల ఆయకట్టు రైతులకు కూడా తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే సమీక్ష నిర్వహించి, నీటి పంపిణీపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని అన్నారు. రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడమే తమ ప్రధాన డిమాండ్ అని, ప్రభుత్వం నిర్లక్ష్యం కొనసాగిస్తే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటం చేస్తుందని బీరం హర్షవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల కష్టాలను పట్టించుకోకుండా అధికారాన్ని అనుభవించడం సరికాదని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎండిపోతున్న పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ మండల అధ్యక్షుడు గజ్జె ఈదన్న యాదవ్, మహేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, సంకటి మద్దిలేటి, పాండురంగయ్య శెట్టి, సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, స్వామి నాయుడు, మహేష్ యాదవ్, ఖాదర్ యాదవ్ మాజీ సర్పంచ్, మాజీ సర్పంచ్ చక్రధర్ గౌడ్, బాల గౌడ్, జింకల రమేష్, మైచందర్, తగరం ఆటో కుర్మయ్య, ఆనంద్ యాదవ్, సర్పంచ్ మద్దూరి శంకర్, చక్కెర పవన్ కుమార్, దేగ శేఖర్, వివిధ గ్రామాల సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.